www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
04.02.2024
సంపుటి:2 సంచిక:109

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## లుక్ ఈస్ట్... రియల్ బూస్ట్

మరోసారి తెరమీదకు లుక్ ఈస్ట్ విధానం..
తాజా ప్రకటనతో సిటీలో రియల్ గ్రోత్

..మిగతా 3 లో



### సీఎం రేవంత్ రెడ్డితో అహ్లువాలియా భేటీ

సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్ రెడ్డితో ప్రముఖ ఆర్థిక వేత్త, ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లువాలియా శనివారం భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి కేంద్ర, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, గడిచిన పదేండ్లలో భారీగా పెరిగిన అప్పులు, వాటి ప్రభావం, కాంగ్రెస్ హయాంలో దేశంలో అనుసరించిన ఆర్థిక సంస్కరణలు, వివిధ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

– విశాల భారతి, స్టేట్‌బ్యూరో



పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత ప్రముఖ సినీ నటుడు చిరంజీవిని కలిసి సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు ప్రకటన సందర్భంగా శనివారం సాయంత్ర పద్మవిభూషణ్‌చిరంజీవి విందు ఏర్పాటు చేయగా సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవికి అవార్డు రావడం మనందరికీ గర్వకారణం- అన్నారు. ఈ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

– విశాల భారతి, స్టేట్‌బ్యూరో



## నేడు కేబినెట్ మీటింగ్

- ఆరు గ్యారంటీల అమలుపై చర్చ
- రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్
- త్వరలోనే అమలు చేసేందుకు మీటింగ్‌లో చర్చ
- ఫిబ్రవరి 8 నుంచి బడ్జెట్ సమావేశాలు
- ఓటాన్‌అకౌంట్‌బడ్జెట్‌పెట్టనున్న ప్రభుత్వం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణ కేబినెట్ నేడు సమావేశం కానుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సెక్రటేరియట్‌లో మంత్రులు సమావేశం కానున్నారు. రానున్న బడ్జెట్ సమావేశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. దీంతో పాటు బడ్జెట్ సమావేశాల తేదీల అంశం కూడా చర్చకు రానుంది. అయితే ఈసారి పూర్తి బడ్జెట్ కాకుండా.. ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టనుంది. ఈ సమావేశంలో ఆరు హామీలపై చర్చ జరగనుంది. ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలిండర్ అంటూ ప్రచారం జరిగింది. త్వరలోనే ఇది అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ రెండు అంశాలపై మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలిపే

..మిగతా 2 లో



## సీఎం కొడంగల్ పర్యటన రద్దు

- రేపు రాంచీకి వెళ్లనున్న రేవంత్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 5న జార్ఖండ్ రాజధాని రాంచీలో పర్యటించనున్నారు. ప్రస్తుతం జార్ఖండ్ రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం కారణంగా ఆ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్, జేఎంఎం, ఆర్జేడీ ఎమ్మెల్యేలకు హైదరాబాద్ లో క్యాంప్ ఏర్పాటు చేశారు. వీరంతా శామీర్ పేట లోని లియోని రిసార్ట్ లో ఉన్నారు. బలపరీక్ష నేపథ్యంలో రేపు సాయంత్రం బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి జార్ఖండ్ ఎమ్మెల్యేలు వారి రాష్ట్రానికి ప్రయాణం కాబోతున్నారు. ఆ మరుసటి రోజు సీఎం రేవంత్ రెడ్డి రాంచీకి వెళ్లనున్నారు. దీంతో ఈ టూర్ కు ప్రాధాన్యం ఏర్పడింది. వాస్తవానికి ఫిబ్రవరి 5న తన సొంత నియోజకవర్గం కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించాల్సి ఉంది. కానీ జార్ఖండ్ లోని రాజకీయ పరిణామాలతో కొడంగల్ టూర్ క్యాన్సిల్ చేసుకున్న రేవంత్ రెడ్డి జార్ఖండ్ కు వెళ్లనున్నారు.



## బీజేపీని ఎదుర్కోవడం కాంగ్రెస్ తరం కాదు

- ఆ పార్టీ 40 సీట్లు నిలబెట్టుకోవడం కూడా కష్టమే
- కేసీఆర్ లాంటి బలమైన లీడర్లే బీజేపీని అడ్డుకోగలరు
- ఇండియా కూటమికి అంతబలముంటే లీడర్లు ఎందుకు బయటకువస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
బీజేపీని ఎదుర్కోవడం కాంగ్రెస్ తరం కాదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నటికీ బీజేపీకి ప్రత్యామ్నాయం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే వారణాసిలో పోటీ చేసి గెలవాలని, కాంగ్రెస్ పార్టీ తనకున్న 40 స్థానాలను కూడా ఈసారి నిలబెట్టుకునే అవకాశం లేదంటూ కాంగ్రెస్ పై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నానని తెలిపారు కేటీఆర్. కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి వల్లనే ఇండియా కూటమి చెల్లాచెదురు అవుతున్నదని, కనుక ఏఐసీసీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని కేటీఆర్ సూచించారు. నిజానికి బిజెపిని ఆపగలిగే శక్తి కేవలం బలమైన ప్రాంతీయ రాజకీయ శక్తులకే ఉన్నదని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ అధినేతలు, పలు రాష్ట్రాల సీఎంలు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, స్టాలిన్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వంటి బలమైన నాయకులే దేశంలో బీజేపీని అడ్డుకోగలరని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీజేపీకి కాంగ్రెస్ ఏ మాత్రము ప్రత్యామ్నాయము కాదన్నారు. గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో బిజెపితో నేరుగా పోటీ పడాల్సి ఉన్న కాంగ్రెస్, ఆ రాష్ట్రాలను వదిలి పెట్టి ఇతర రాష్ట్రాల్లో ఇతర పార్టీలతో పోటీ పడుతుందని సెటైర్లు వేశారు దీంతో బీజేపీకి లాభం చేకూరుతుంది, ఇండియా కూటమిలోని పార్టీల గెలుపు అవకాశాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి నుంచి ఒక్కో పార్టీ బయటకు వెళ్తున్నాయి. ఓవైపు బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాలపై కాంగ్రెస్ తీరు నచ్చక.. తమ దారి తాము చూసుకుంటున్నామని తేల్చేశారు. రాష్ట్రంలో బలమైన టీఎంసీకి తక్కువ సీట్లిచ్చి, ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని భావించడంతో

..మిగతా 2 లో

## ఎల్‌కే అద్వానీకి భారత రత్న

- బీజేపీ కురువృద్ధుడికి అరుదైన గౌరవం
- ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్
- 14 ఏండ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్ లోకి..
- వాజ్‌పేయితో కలిసి బీజేపీ స్థాపన

**విశాల భారతి, నేషనల్ బ్యూరో:**
రాజకీయ కురువృద్ధుడు, బీజేపీ అగ్రనేత ఎల్ కే అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో గౌరవించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.
'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్ని ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి



..మిగతా 2 లో



## రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేస్తాం

- గత ప్రభుత్వ తప్పులను సరిచేస్తున్నం..
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- పొంగులేటితో కర్ణాటక రెవెన్యూ మంత్రి రాజన్ భేటీ

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పదేండ్లలో రెవెన్యూ శాఖను, యంత్రాంగాన్ని, వ్యవస్థను, దుర్వినియోగ చేసిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్‌ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టిందని, ఆ దిశలో పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సెక్రటేరియట్‌లో శనివారం కేరళ ప్రభుత్వ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి కె.రాజన్, ఆ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ కార్యదర్శి సాంబశివరావ్, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌కూడా పాల్గొన్నారు.
కేరళ రాష్ట్రంలో అమలవుతున్న హౌసింగ్ స్కీమ్‌తో పాటూ రెవెన్యూ విభాగం పనితీరు, వాటి వివరాలను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో రాష్ట్ర రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని, అదే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారథిగా ఉంటుందని, ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రజలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, అకాంక్షలు నేరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## రాజయ్య రాజీనామా

- తాటికొండ రాజయ్య రాజీనామా
- త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటన
- పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీప్‌దాస్‌మున్షీ తో భేటీ
- వరంగల్‌ఎంపీగా పోటీ చేసే అవకాశం?

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
మాజీ డిప్యూటీ సీఎం తాటి కొండ రాజయ్య బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ పంపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. రాజయ్య రాజీనామా లేఖపై బీఆర్ఎస్ హైకమాండ్ఎలా స్పందిస్తుందో చూడాలి.



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ టికెట్ రాజయ్యకు కాకుండా కడియం శ్రీహరికి బీఆర్ఎస్‌పార్టీ కేటాయించింది. అప్పటి నుంచి రాజయ్య అసంతృప్తితో

..మిగతా 2 లో

## బీజేపీ నేత కాళ్లు మొక్కితే.. లిక్కర్ కేసు నుంచి బయటపడ్డావ్..

- కాంగ్రెస్‌ప్రజా ప్రభుత్వాన్ని విమర్శిస్తవా?
- ఎక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసినా ఓడిస్తరు..
- ఎమ్మెల్సీ కవితపై మంత్రి కొండా సురేఖ ఫైర్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై మంత్రి కొండా సురేఖ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లిక్కర్ కేసులో ఇరుక్కొని బీజేపీ నేతల కాళ్లు మొక్కి బయటపడ్డ కవిత.. కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం.. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కొండా సురేఖ బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భద్రాద్రి సీతారాములకు కేసీఆర్ మనవడు ఏ హోదాలో పట్టు

..మిగతా 2 లో





## ఒక స్థాయిలో ఉన్న నేతలు పార్టీ మారొద్దు

- అలా మారితే ఆ స్థాయి, గౌరవం ఉండదు..
- ఇది నా అనుభవంతో చెప్తున్న విషయం
- బీజేపీ నేత ఈటల రాజేందర్ కామెంట్స్
- బీఆర్ఎస్‌లో చేరాలని సోషల్ మీడియాలో పోస్టులు

.2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
2
ఆదివారం,
04.02.2024
హైదరాబాద్

# బీజేపీని ఎదుర్కోవడం కాంగ్రెస్ తరం కాదు

**మొదటిపేజీ తరువాయి**

మొదటికే మోసం వచ్చింది. మరోవైపు పంజాబ్, ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ పార్టీ సైతం కూటమి నుంచి కాకుండా ఒంటరిగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తామని చెబుతోంది. కాంగ్రెస్ విధానాలు, సీట్ల పంపకాలపై వారి తీరుతో కేజ్రీవాల్ విసుగు చెందారని ఆప్ వర్గాలు చెబుతున్నాయి. బిహార్ విషయానికొస్తే నితీష్ ఎప్పుడు ఏ పార్టీకి మద్దతు తెలిపి కూటమి ఏర్పాటు చేస్తారో రాజకీయ విశ్లేషకులు కూడా ఊహించడం కష్టమే. కాంగ్రెస్ తో ఏర్పాటు చేసిన కూటమినుంచి బయటకు వచ్చి బీజేపీకి మద్దతు తెలిపి ఏకంగా 9వ సారి బిహార్ సీఎంగా నితీష్ కుమార్ ఇటీవల ప్రమాణ్వీకారం చేశారు. దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ కాస్త పరవాలేదనిపిస్తోంది. ఏపీలో ఆ పార్టీ పరిస్థితి అంతంత మాత్రమే. తమిళనాడులో డీఎంకే పార్టీతో సన్నిహితంగా కనిపిస్తున్నా.. సైద్ధాంతిక విభేదాలు బహిర్గతం అవుతూనే ఉంటాయి. లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల పంపకం ఎలా ఉంటుందనే అంశంపై అక్కడ సైతం ఉత్కంఠ నెలకొంది.

# ఒక స్థాయిలో ఉన్న నేతలు పార్టీ మారొద్దు

- అలా మారితే ఆ స్థాయి, గౌరవం ఉండదు..
- ఇది నా అనుభవంతో చెప్తున్న విషయం
- బీజేపీ నేత ఈటల రాజేందర్ కామెంట్స్
- బీఆర్ఎస్‌లో చేరాలని సోషల్ మీడియాలో పోస్టులు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**



తెలంగాణ ఉద్యమంలో కీలక నాయకుడు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన సీనియర్ పొలిటీషియన్ ఈటల రాజేందర్ గతంలో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి దాదాపు ఆయన 20 ఏండ్లు పార్టీతోనే ఉన్నారు. కేసీఆర్ అంహకార, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ.. ఆయన బీఆర్ఎస్‌నుంచి బీజేపీలో చేరారు. అనంతరం ఆయనపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కభూ కబ్జాల ఆరోపణలు చేసింది. ఆయన బీజేపీలోకి వెళ్లిన తర్వాత 2023 జులైలో బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ లాంటి కీలక బాధ్యతలు కూడా హైకమాండ్ అప్పగించింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. గత కొంత కాలంగా బీజేపీలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో పార్టీల మార్పులపై ఇటీవల ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈటల స్పందించారు. 'ఒక పార్టీలో ఒక స్థాయిలో ఉన్న నాయకులు ఇంకొక పార్టీకి మారొద్దు. నా అనుభవంతో చెబుతున్నా' అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తనకు స్థాయి, స్థానం గౌరవం, బంధం, అనుబంధం ఈ పార్టీతోనే ఉండేదని వ్యాఖ్యానించారు. కానీ మరొక పార్టీలోకి మారానని అన్నారు.

'ఒక పార్టీలోకి మారినప్పుడు మనకు అక్కడ దొరికిన గౌరవం దొరకాలంటే.. అక్కడ ఉన్న పొజీషన్‌దొరకాలంటే అది సాధ్యమయ్యే పని కాదు' అని అన్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో ఉంటే బాగుండేదని పరోక్షంగా చెప్పకనే చెప్పారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం లేపు తున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అభిమానులు వచ్చేయండి సర్ మళ్లీ బీఆర్ఎస్‌లోకి అని ఆహ్వానిస్తున్నారు.

# బీజేపీ నేత కాళ్లు మొక్కితే.. లిక్కర్ కేసు నుంచి బయటపడ్డావ్..

**మొదటిపేజీ తరువాయి**

వస్త్రాలు తీసుకెళ్లాడని ప్రశ్నించారు. ఆ సొమ్ము కేసీఆర్ సొంత డబ్బులేనా..? ప్రజల సొమ్ము దోచుకున్న బీఆర్ఎస్‌కు.. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి సురేఖ ధ్వజమెత్తారు. లిక్కర్ రాణిగా పేరు పొందిన కవిత ఎక్కడ నుంచి ఎంపీగా పోటీ చేసినా ప్రజలు ఓడగొట్టి ఇంటికి పంపుతారని హెచ్చరించారు. తమ కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని సురేఖ అన్నారు. పూలే గురించి ఎమ్మెల్సీ కవిత మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్న కొండా సురేఖ.. పదేండ్లు పరిపాలించినప్పుడు పూలే గుర్తుకు రాలేదా? అంటూ ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ నేతలకు భూముల కబ్జాపై ఉన్న దృష్టి.. అభివృద్ధిపై లేదని.. కేసీఆర్, కేటీఆర్ వైఫల్యంతోనే కేంద్ర ప్రభుత్వ నిధులను తేలేకపోయారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు.

# నేడు కేబినెట్ మీటింగ్

**మొదటిపేజీ తరువాయి**

అవకాశం ఉంది. ఈ అంశాలే కాకుండా పలు కీలక అంశాలపై కేబినెట్ చర్చకు అవకాశం ఉంది.

**రెండో వారంలో బడ్జెట్ సమావేశాలు**

ఈ నెల 8 నుంచి బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉన్న సంగతి తెలిసిందే. తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. 9వ తేదీన గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ జరిగే అవకాశం ఉంది. 10న మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత 12 నుంచి 5 రోజుల పాటు సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్న సంగతి తెలిసిందే. 6 హామీల్లో మరో రెండు పథకాలు రూ. 500 గ్యాస్ సిలిండర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తామని సీఎం ప్రకటించిన నేపథ్యంలో.. రేపటి కేబినెట్ భేటీలో వాటిపై చర్చ జరిగే అవకాశం ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన నేపథ్యంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను బేరీజు వేసుకుని పూర్తిస్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



# అంతా తూచ్.. నేను చచ్చిపోలేదు

- నిక్షేపంలా ఉన్నా
- సర్వైకల్ క్యాన్సర్ అవగాహన కోసం అబద్ధం చెప్పా
- నటి పూనమ్ పాండే
- మండిపడుతున్న నెటిజన్లు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బాలీవుడ్ నటి పూనమ్ పాండే సర్వైకల్ క్యాన్సర్ తో చనిపోయినట్టు మీడియాలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పూనమ్ మేనేజర్ ఈ పోస్ట్ పెట్టడంతో మీడియా మొత్తం నిజమేనని నమ్మింది. ఆమె మృతిపై నిర్ధారణ చేసుకోకుండానే అందరూ వార్తలు అల్లారు. అయితే తాజాగా పూనమ్ పాండే తాజాగా ఓ వీడియోను విడుదల చేశారు. తాను చనిపోలేదని బతికేఉన్నానని చెప్పుకున్నారు. సర్వైకల్ క్యాన్సర్ మీద దేశ ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాను చనిపోయినట్టు ప్రకటించానన్నారు. కాగా పూనమ్ పాండే మీద నెటిజన్లు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ విమర్శిస్తున్నారు.

# ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

- కాంగ్రెస్ ఎంపీ సీట్లకు పోటా పోటీ
- 19 స్థానాలకు 306 అప్లికేషన్లు
- చివరి ఒక్క రోజే 166 మంది క్యూ..
- ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఇప్పటికే అధికార, విపక్ష పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మళ్లీ మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ ప్రయత్నిస్తుండగా.. మోడీ సర్కార్ ను గద్దె దించే దిశగా ఇండియా కూటమి తో సహా విపక్ష పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి. మరో రెండు, మూడు నెలల్లోనే ఈ లోక్‌సభ ఎన్నికలు జరగనున్నట్లు తెలుస్తోంది. అయితే విపక్ష పార్టీల నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు భారీగా పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ప్రధాన విపక్షమైన, తెలంగాణలో అధికార కాంగ్రెస్‌పార్టీ ఎంపీలుగా పోటీ చేయాలనుకునే ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ గడువు శనివారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మొత్తం 306 అప్లికేషన్లు వచ్చాయని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ఒక్కరోజే 166 మంది దరఖాస్తు**

అయితే చివరిరోజు కావడంతో ఈరోజు ఏకంగా 166 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఖమ్మం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, భువనగిరి నుంచి పీసీసీ ఉపాధ్యాక్షురాలు బంద్రు శోభారణి, సికింద్రాబాద్ నుంచి డాక్టర్ రవీందర్ గౌడ్‌లు దరఖాస్తు చేసుకున్నారు. ఇక పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కొడుకు గడ్డం వంశీ, వరంగల్ నుంచి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు ఎంపీగా పోటీ చేసేందుకు దరఖాస్తులు చేసుకున్నారు.

**17ఎంపీ స్థానాలకు 306 దరఖాస్తులు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. లోక్‌సభ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతోంది. కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ ఉంటేనే.. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని విధాలుగా బాగుంటుందని ప్రచారం మొదలు పెట్టింది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి లోక్‌సభ బరిలో దిగేందుకు భారీగా పోటీ కనిపిస్తోంది.. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు గాను.. 306 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఖమ్మం లోక్ సభ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని, భువనగిరి నుంచి పీసీసీ వైస్‌ప్రెసిడెంట్ బంద్రు శోభారాణి, సికింద్రాబాద్ సీటు కోసం డాక్టర్ రవీందర్ గౌడ్, వేణుగోపాల్ స్వామి, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు గడ్డం వంశీ, వరంగల్ నుంచి మోత్కుపల్లి నర్సింహులు.. మల్కాజ్‌గిరి నుంచి బండ్ల గణేశ్, ఖమ్మం నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్.. నాగర్‌కర్నూల్ నుంచి మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, ఆయన కుమార్తె చంద్రప్రియ, మల్కాజ్‌గిరి తో పాటు వరంగల్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్ నుంచి కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తెలంగాణ మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఇలా పలువురు ప్రముఖులు కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.. మరి టికెట్ దక్కేది ఎవరికో మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.






# 3 వేల లీటర్ల లిక్కర్‌బాటిల్స్ ను.. జేసీబీతో తొక్కించిన్రు..

- 338 నకిలీ మద్యం కాటన్లు ఖతం
- రూ. 1. 20 కోట్ల విలువైన లిక్కర్ ధ్వంసం

**విశాల భారతి, ఎల్బీనగర్:**

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్‌పేటలో భారీగా పట్టుబడిన నకిలీ లిక్కర్‌ను ఎక్సైజ్ అధికారులు శనివారం ధ్వంసం చేశారు. 3000 లీటర్ల అక్రమ మధ్యాన్ని జేసీబీ సాయంతో ధ్వంసం చేసినట్లు సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ.. 2022 డిసెంబర్‌లో ఒడిశా నుంచి రాష్ట్రానికి అక్రమంగా వస్తున్న నకిలీ మద్యం తీగ లాగితే డొంక కదిలింది. ఈ కేసును చేధించిన తెలంగాణ ఎక్సైజ్ పోలీసులు ఒడిశా రాష్ట్రంలోని కటక్ అభయారణ్యంలో నడుపుతున్న అనుమతి లేని మద్యం తయారీ పరిశ్రమ (డిస్టిలరీ)ని ధ్వంసం చేసి సుమారు రూ. 8 కోట్ల లిక్కర్ ముడి సరుకును అక్కడే ధ్వంసం చేశారు. డిస్టిలరీ లో లభించిన సుమారు 358 (కాటన్ల) కేసుల నకిలీ మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అప్పటి నకిలీ మద్యం కేసులకు సంబంధించి విచారణ ముగిసిన అనంతరం ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. రవీందర్ రావు సమక్షంలో హయత్ నగర్ సీఐ టి.లక్ష్మణ్ గౌడ్ , ఇబ్రహీం పట్నం సీఐ టి. శ్రీనివాస్ రెడ్డి కలిసి హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేటలో ధ్వంసం చేశామన్నారు. మద్యం కార్టన్లను జేసీబీ సాయంతో మీడియా సమక్షంలో ధ్వంసం చేయించామన్నారు. ప్రాథమిక రసాయన పరీక్షల అనంతరం ఇది సేవించడానికి హానికరమైనదిగా భావించి ధ్వంసం చేయడానికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అక్కడే పట్టుబడిన 1,050 కేజీల నల్లబెల్లం 35 బస్తాల్లో ఉండగా..( ఒక్కో బస్తాలో సుమారుగా 30 కేజీలు) గౌరెల్లి మూసీ నదిలో పారబోసి ధ్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ సీఐ టి.సత్యనారాయణ, ఎస్సైలు బి.వెంకన్న, యాదయ్య , హనుమంతు, సరళ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎల్‌కే అద్వానీకి భారత రత్న

**మొదటిపేజీ తరువాయి**

చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా'' అని ప్రధాని రాసుకొచ్చారు.

**14 ఏళ్లకే ఆరెస్సెస్‌లోకి..**

అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాక్‌లో ఉంది)లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు.

దేశ విభజన తర్వాత ముంబయిలో స్థిరపడ్డ అద్వానీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో ఢిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 197072లో భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు.

**రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్‌లోకి..**

1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977- 80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977- 79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలైన అనంతరం రాజ్యసభలో కొంతకాలం పాటు ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు.

**బీజేపీను స్థాపించి..**

1980లో అద్వానీ సహా కొంతమంది జన సంఘ్ నేతలు జనతా పార్టీని వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి బీజేపీ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వానీ గెలిచారు.

**లోక్‌సభలో సుదీర్ఘకాలం ప్రతిపక్ష నేతగా..**

2004 ఎన్నికల్లో బీజేపీ ఓటమిపాలవ్వడంతో అద్వానీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో బీజేపీ ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీ నగర్ నుంచి గెలుపొందిన అద్వానీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు.

# రాజయ్య రాజీనామా

**మొదటిపేజీ తరువాయి**

ఉన్నారు. తర్వాత రాజయ్యకు రైతుబంధు చైర్మన్ పదవి ఇచ్చినా ఆయన సంతృప్తిగా లేరు. రాజయ్య వరంగల్ ఎంపీ టికెట్ ఆశించారు. అయితే కేసీఆర్ నుంచి ఎలాంటి రిప్లై లేదు. పార్టీలో తీవ్ర అసంతృప్తితో ఉన్నానని తనకు గుర్తింపు లేదని రాజయ్య అన్నారు. ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటూ నాయకులు అప్రజాస్వామికంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నంత మాత్రాన పోరాటం చేయలేమా? అని ప్రశ్నించారు. తన మద్దతు దారులతో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.రాజయ్య ఇటీవల వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అప్పటి నుంచి ఆయన కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి కూడా రాజయ్య చేరికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. వరంగల్ ఎంపీ టికెట్ రాజయ్యకు కేటాయించే అవకాశముందని సమాచారం. ఆ హామీతోనే ఆయన పార్టీ మారుతున్నట్లు తెలుస్తోంది.

# భారతరత్నకు మచ్చ తెచ్చారు..

**అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు**


దేశ మాజీ ఉప ప్రధాని, బీజేపీ కురువృద్ధుడు లాల్‌కృష్ణ అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఈ విషయాన్ని స్వయంగా మన ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. అద్వానీ భారతరత్నకు ఎంపిక అవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా పలువురు ప్రముఖులు అద్వానీకి శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ అభివృద్ధికి అద్వానీ జీ చేసిన కృషిని మరువలేమంటూ కొనియాడారు. దేశ రాజకీయాల్లో కార్యకర్త స్థాయి నుంచి ఉప ప్రధానమంత్రిగా సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ సందర్భంగా అద్వానీ సంతోషం వ్యక్తం చేశారు. కృతజ్ఞతతో ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నానని చెప్పారు. తన ఆదర్శాలు, సిద్ధాంతాలకు దక్కిన గౌరవమని అన్నారు. కేవలం వ్యక్తిగా మాత్రమే కాదని, జీవిత ప్రయాణంలో తన సామర్థ్యానికి తగినట్టుగా చేసిన సేవలకు దక్కిన మంచి గౌరవం అని అద్వానీ చెప్పారు. అద్వానీకి భారతరత్న ప్రకటించడంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతుంటే ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాత్రం ఖండించారు. అంతేకాకుండా అద్వానీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు





# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బర్త్‌డే

- కొండాపురం గ్రామంలో కేక్ కట్ చేసి పంపిణీ
- 'హ్యాపీ బర్త్‌డే మేడం' అంటూ గ్రామస్తుల సంబరాలు



**విశాల భారతి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి బర్త్‌డే వేడుకలు శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని రాయపర్తి మండలం.. కొండాపురం గ్రామంలో కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యశస్వినిరెడ్డి బర్త్‌డే కేక్ కట్ చేశారు. చిన్నారులకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. 'హ్యాపీ బర్త్‌డే యశస్విని మేడం' అంటూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎర్రబెల్లి నరేందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మమ్మద్ ఖదీర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి అంగిరేకుల మధుకర్ , సీనియర్ నాయకులు రాధారపు రాజు, గాదె రమేశ్, రామగిరి శివ, ఎండీ అక్బర్, కోతుల మల్లయ్య, కేతం సోమయ్య, యూత్ అధ్యక్షుడు రాధారపు కృష్ణ, దురిశెట్టి మురళి, కోల రాకేశ్, కొండ సంతోష్, కనుకుంట్ల మధుకర్ , మాదగాని రంజిత్, అవిరిండ్ల లింగన్న, ఎర్రం ఎల్లయ్య, కన్న బోయిన చిన్న దూడయ్య, గ్రా యువత, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



రియల్ ఎస్టేట్ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని కొత్త ప్రభుత్వం ప్రకటన చేయడం, అందులోనూ లుక్ ఈస్ట్ పాలసీని లోతుగా విశ్లేషిస్తామని ప్రకటించడంతో మరోసారి గ్రేటర్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఆశలను రెట్టింపు చేశాయి. దీంతో గడిచిన రెండు దశాబ్దాలుగా వెస్ట్ జోన్‌కే పరిమితమైన అభివృద్ధి కూడా రియల్ ఎస్టేట్ అక్కడే కేంద్రీకృతమైంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం లేవనెత్తిన అంశంతో ఇప్పుడు ఈస్ట్‌జోన్ వైపు అందరి దృష్టిని ఆకర్షించింది. లుక్ ఈస్ట్‌పై ప్రభుత్వం చూపిన చొరవతో రియల్ సంస్థలు అటువైపు ఫోకస్ చేసే అవకాశం ఉంది.

# లుక్ ఈస్ట్... రియల్ బూస్ట్

## మరోసారి తెరమీదకు లుక్ ఈస్ట్ విధానం.. తాజా ప్రకటనతో సిటీలో రియల్ గ్రోత్

**విశాలభారతి, హైదరాబాద్ :**
గ్రేటర్ హైదరాబాద్ నగరం నలువైపులా విస్తరిస్తుంది. గడచిన రెండు దశాబ్దాలుగా వెస్ట్ జోన్‌లో భారీ అభివృద్ధి చూసిన రియల్ ఎస్టేట్ ఇప్పుడు ఈస్ట్‌జోన్ వైపు చూస్తోంది. 'లుక్ ఈస్ట్' పేరుతో ప్రభుత్వం చూపిన చొరవతో రియల్ సంస్థలు అటువైపు దృష్టి సారించే అవకాశం ఉంది. ఇప్పటికే పెరిగిన రోడ్ కనెక్టివిటీకి తోడు ఎయిర్ పోర్టు మెట్రో అలైన్‌మెంట్ ఎల్బీ నగర్ కేంద్రంగా విస్తరించడం ఈస్ట్ సిటీకి అత్యంత అనుకూలమైన విషయం. ఈ కారణంగా స్థిరాస్తి పెట్టుబడులకు గ్రేటర్ ఈస్ట్ జోన్ మంచి సెంటర్ అవుతోందంటున్నారు. ప్రస్తుతం నగరంలో పెరిగిన ఇండ్ల ధరలతో సామాన్యుడి కలలు మరింత ప్రియంగా మారుతున్నాయి. ఈ క్రమంలో లుక్ ఈస్ట్ పాలసీ వలన అందుబాటులో ఉండే ఇండ్లు సామాన్యుడికి దొరకడానికి ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు.

**ఇరుకైన ఐటీ కారిడార్...**
మాదాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మణికొండ, నార్సింగి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, ఔటర్ రింగ్ రోడ్డు వరకు వెస్ట్ జోన్‌లో రియల్ ఎస్టేట్ డెవలప్ అయ్యింది. అనేక నివాస, వాణిజ్య సముదాయాలు, ఐటీ సంస్థలు అందుబాటులోకి వచ్చాయి. ఆయా ప్రాంతాల్లో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉన్న భూముల ధరలు కూడా అమాంతం పెరిగాయి. ఇక తగ్గిపోయిన భూముల లభ్యత, ఇబ్బడిముబ్బడిగా పెరిగిన రెసిడెన్షియల్ ప్రాజెక్టులతో ఐటీ కారిడార్ మొత్తం నిండిపోయింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఈస్ట్ సిటీపై దృష్టి సారించడం వలన ఆయా ప్రాంతాల్లో సామాన్యుడి సొంతింటి కల సాకారం అవుతుంది. దీంతోపాటు ఉప్పల్, ఎల్బీనగర్ వంటి ప్రాంతాల్లో భారీ ప్రాజెక్టులకు అవసరమైన భూముల లభ్యత, అందుబాటులో విశాల స్థలం, మంచి మౌలిక వసతులు కలిగిన ప్రాంతంలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఈస్ట్ సిటి అవకాశంగా మారనుంది.

**ఈస్ట్ సిటీలో రియల్ బూస్టప్**
ఇక ఈస్ట్ జోన్‌లో ఇప్పటికే నాగోల్, ఎల్‌బి నగర్ వరకు మెట్రో రైల్ అందుబాటులో ఉంది. ఉప్పల్ సమీపంలో భగాయత్ లే అవుట్, మెట్రో డిపో వద్ద వాణిజ్య సముదాయాలకు ఇంకా చాలా అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా ఎస్ఆర్డీపీలో భాగంగా అనేక జంక్షన్లు ట్రాఫిక్ ఫ్రీ అయ్యాయి. మెట్రో విస్తరణ ఇప్పుడు ఈస్ట్ సిటీకి బూస్టప్ ఇవ్వనుంది. హైదరాబాద్ తూర్పు భాగంలో ఐటీ కంపెనీలు, పరిశ్రమలు తీసుకువచ్చేలా ప్రభుత్వం 'లుక్ ఈస్ట్' పాలసీ తీసుకువచ్చింది. వరంగల్ హైవే వైపు ఇండస్ట్రియల్ కారిడార్ వంటి అంశాలు పరిశీలనలో ఉన్నాయి. ఉప్పల్, ఎల్బీనగర్, నాగోల్, హయత్ నగర్, పోచారం వంటి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ అబివృద్ధికి చాలా వరకు అవకాశం ఉంది. ఉప్పల్ భగాయత్‌లో హెచ్ఎండిఏ డెవలప్ చేసిన ప్రాంతంలో జరుగుతున్న రియల్ డెవలప్‌మెంట్ ఈస్ట్ జోన్‌లో స్థిరాస్తికి క్రమంగా డిమాండ్ పెంచనుంది. ఈ ప్రాంతాల్లో వాణిజ్యపరమైన ఆస్తులను కొనుగోలు చేసేవారి సంఖ్య కూడా పెరగనుంది. ఇక వెస్ట్ జోన్‌తో పోల్చితే భూముల ధరలు కూడా తక్కువగా ఉండటంతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం మరింత పుంజుకునే అవకాశం ఉంటుంది.



# కేంద్ర బడ్జెట్‌తో రియల్ ఆశలు

## టైర్-2 నగరాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యత

కేంద్ర బడ్జెట్‌తో రియల్ ఎస్టేట్ ఆశలు రేకెత్తిస్తున్నాయి. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో మౌలిక వసతుల అభివృద్ధి, కనెక్టివిటీ పెంచడానికి ప్రాధాన్యతనిస్తామని తెలిపింది. దీంతో దేశంలోని ప్రధాన నగరాలతోపాటు టైర్ - 2, టైర్ - 3 నగరాల్లో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ప్రయోజనం చేకూరుతుందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి రియల్ ఎస్టేట్ రంగానికి ప్రయోజనం కలిగించేలా చేసిన ప్రకటనలతో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం స్పష్టం అవుతుంది. అందులో మొదటిది ప్రధానమంత్రి ఆవాస్ యోజన. వచ్చే ఐదేళ్లలో రెండు కోట్ల ఇళ్ల నిర్మించాలని ప్రభుత్వం చెబుతుంది. కేంద్ర ప్రభుత్వం అద్దె ఇళ్లలో, మురికి వాడలలో, అనధికార కాలనీలలో నివసిస్తున్న మధ్యతరగతిలో అర్హులైన వారికి త్వరలో కొత్త పథకాన్ని ప్రవేశపెడతామని కేంద్రం ప్రకటించడం ద్వారా రానున్న రోజుల్లో రియల్ ఎస్టేట్ రంగానికి ప్రాధాన్యత పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.





**విశాలభారతి, హైదరాబాద్ :**
మెరుగైన వసతులే లక్ష్యంగా పెట్టుబడి వ్యయ కేటాయింపులను పెంచడం వలన రియల్ ఎస్టేట్ వృద్ధి చెందడానికి సహాయపడుతుందని, ఈ కేటయింపులలో ఎక్కువ భాగం వివిధ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ అప్ గ్రేడ్, కొత్త ప్రాజెక్టుల కోసం వినియోగించనుంది కేంద్రం బడ్జెట్‌లో తెలిపింది. దీంతోపాటు పట్టణ ప్రాంతాలలో రవాణా ఆధారిత సేవలను ఆప్ గ్రేడ్ చేయడం వలన నగరాలలో ఇళ్ల డిమాండ్‌ను పెంచి, రెసిడెన్షియల్ ఇళ్ల ధరలను ప్రభావితం చేయనుందని భావిస్తున్నారు. ఇక టూరిజం కేంద్రాలను అభివృద్ధి చేయడం వలన ఆయా ప్రాంతాల్లో హోటల్స్, రెస్టారెంట్స్, హాస్పిటాలిటీ బిజినెస్ వృద్ధి చెందేలా చేస్తుంది. ఇక స్టార్టప్‌ల కోసం మరో ఏడాది పాటు పన్ను ప్రయోజనాన్ని పొడిగించింది. దీని కారణంగా రియల్ ఎస్టేట్ రంగం వృద్ధి చెందే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**టైర్-2 నగరాలకు రియల్ భరోసా...**
తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ వలన టైర్ 2 నగరాలకు కూడా రియల్ భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తుంది. రానున్న రోజుల్లో టైర్ 2 నగరాల్లో ప్రాధాన్యత ఇవ్వడం వలన మౌలిక వసతులు, రవాణా సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. దీని వలన రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులకు ఆదరణ పెరగనుంది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా టైర్ 2 నగరాలకు అత్యంత స్కోప్ ఉండటంతో... భవిష్యత్‌లో రియల్ రంగంలో పెట్టుబడులు పెరుగుతాయని, కొనుగోళ్లు కూడా వృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని భావిస్తున్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# ఈ నెల 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు

- సిద్ధమైన టీడీపీ, వైసీపీ
- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్
- ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే ఛాన్స్




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి ఐదోవ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు కావడంతో పూర్తి స్థాయి బడ్జెట్ కాకుండా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను మాత్రమే సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలోనే అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ సర్వ అస్త్రాలతో సిద్ధమువుతున్నారు. ఐదోవ తేదీ ఉదయం 10 గంటలకు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగం ఉంటుంది. గవర్నర్ ప్రసంగం ముగిసిన తర్వాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరగనుంది. సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే దానిపై బ్యాక్ కమిటీ నిర్ణయం తీసుకోనున్నారు. సభలో చర్చించాల్సిన అంశాలపై కూడా ఈ భేటీలో నిర్ణయిస్తారు. అయితే ఎన్నికలకు సమయం దగ్గర పడుతూ ఉండటంతో సమావేశాలు మూడు రోజులు మాత్రమే జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై చర్చ కూడా అవసరం లేదని, ఈనేపథ్యంలోనే ఒకే రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం, అదే రోజు ఆమోదించడం చేసే ఆలోచనలో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది. మొదటి రోజు గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు సమాచారం. ఫిబ్రవరి ఆరోవ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. అదే రోజు లేదా ఏడోవ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టేలా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిసింది. అయితే, ఖచ్చితంగా ఎన్ని రోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగేది బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. అసెంబ్లీ సమావేశాల కోసం టీడీపీ సిద్ధం అవుతుంది.

ఆదివారం టీడీపీ శాసనసభా పక్షం సమావేశం కావాలని భావిస్తోంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగే పార్టీ శాసనసభా పక్ష సమావేశానికి ఎమ్మెల్యేలతో పాటు ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అసెంబ్లీలో లెవనెత్తాల్సిన అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. ఇప్పటికే వైసీపీ నుంచి తెలుగుదేశం, అటు నుంచి ఈ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు విషయంలో అనర్హత వేటు వేసే అంశం కీలక దశకు చేరుకుంది. ఈ క్రమంలోనే ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు స్పీకర్ ని వ్యక్తిగతంగా కలిసి వివరణ కూడా ఇచ్చారు. అటు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామా ఆమోదం చర్చనీయాంశంగా మారింది. రాజకీయ కారణాలతోనే స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారని టీడీపీ ఆరోపిస్తుంది. స్పీకర్ తీరును సభలో ప్రస్తావించాలని ఇప్పటికే పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ప్రజా సమస్యలు, ఐదేళ్లలో అభివృద్ధి జరగలేదని అంశాల్ని సభలో ప్రస్తావించాలని టీడీపీ నిర్ణయించింది.



# నా కోసం ఒక్కసారి బటన్ నొక్కండి

- మీ కోసం ఎన్నోసార్లు బటన్లు నొక్కాను
- నన్ను ఓడించేందుకు దొంగలు ఏకమయ్యారు
- నా బలం జనం మాత్రమే
- దెందలూరు సిద్ధం సభలో జగన్




**ఆంధ్రప్రదేశ్ ,విశాలభారతి:** మరో చారిత్రక విజయాన్ని అందుకునేందుకు మీరంతా సిద్ధమా.?' అని సీఎం జగన్ దెందులూరు 'సిద్ధం' సభలో ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు.. వైసీపీని మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. 'రాబోయే ఎన్నికల యుద్ధంలో మీరు (ప్రజలు) కృష్ణుడైతే నేను అర్జునుడిని. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే ఆయుధాలుగా కౌరవ సైన్యంపై యుద్ధం చేద్దాం. నా కుటుంబ సైన్యమంతా ఇక్కడ కనిపిస్తోంది. పెత్తందారులు ఎవరిపై దాడి చేస్తున్నారో ఆలోచించండి. సంక్షేమం, అభివృద్ధిపై ప్రతిపక్షాలు దాడి చేస్తున్నాయి. రామాయణం, మహాభారతంలో విలన్లు చంద్రబాబు అండ్ కో రూపంలో ఉన్నారు. వారికి ఉన్న సైన్యం పొత్తులు అయితే.. నాకున్న తోడు, ధైర్యం, బలం.. పైనున్న దేవుడు, ప్రజలు' అని జగన్ అన్నారు.

**చంద్రబాబు ఏం చేశారు.?**

టీడీపీ అధినేత చంద్రబాబు మూడుసార్లు సీఎం అయ్యారని.. 14 ఏళ్లు సీఎంగా చేసిన ఆయన ప్రజల కోసం ఏం చేశారు.? అని సీఎం జగన్ దెందులూరు సభలో నిలదీశారు. 'ఏనాడైనా ఒక్క రూపాయి అయినా ప్రజల ఖాతాల్లో వేశారా.?' అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు లంచాలకు మారుపేరు అని ఆరోపించారు. 'వైసీపీ ప్రభుత్వంలో కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ సచివాలయాలు ఏర్పాటు చేశాం. వాటి ద్వారా 500లకు పైగా సేవలు అందిస్తున్నాం. వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఇంటి వద్దకే పథకాలు అందేలా చేస్తున్నానం. డీబీటీ ద్వారా అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా సొమ్ము జమ చేస్తున్నాం. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. నేడు 66 లక్షల కుటుంబాలకు రాష్ట్రంలో సంక్షేమం అందుతోంది. నాడు నేడు స్కూళ్ల రూపు రేఖలు మార్చేశాం. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.' అని జగన్ వివరించారు.

**పింఛన్ల పెంపుపై**

'రాష్ట్రంలో కొత్తగా 15 మెడికల్ కాలేజీలు కడుతున్నాం. కొత్తగా 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నాం. వచ్చే ఎన్నికలు పేదల భవిష్యత్ నిర్ణయించేవి. రూ.3 వేల పెన్షన్ అందాలన్నా.. భవిష్యత్తులో పెరగాలన్నా మీ జగనే మళ్లీ అధికారంలోకి రావాలి. నాకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగనన్న ఉంటేనే సాధ్యమని చెప్పాలి. ఈ ఎన్నికలు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికీ వివరించాలి.' అని పిలుపునిచ్చారు.

**'మీరు ఆ బటన్ నొక్కండి'**

తనకు ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు అన్న సీఎం జగన్.. దెందులూరు సభలో వారికి కీలక సూచనలు చేశారు. 'పేదల సొంతింటి కల నెరవేరాలన్నా.. రైతు భరోసా కావాలన్నా మళ్లీ జగనన్నే రావాలని చెప్పండి. పేదలకు అండగా నిలిచేందుకు 57 నెలల్లో 124 సార్లు బటన్ నొక్కాం. రూ.2.55 లక్షల కోట్లు పేదల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. మీరు నా కోసం ఒక్కసారి బటన్ నొక్కండి. ఒకటి అసెంబ్లీ, ఒకటి పార్లమెంట్ కు ఫ్యాన్ మీద నొక్కాలి.' అంటూ పిలుపునిచ్చారు.



# బస్సు డ్రైవర్ అవతారమెత్తిన పేర్ని నాని

- బస్సు నడిపి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిన మాజీ మంత్రి
- మచిలీపట్నం నుంచి కార్యకర్తలను తీసుకెళ్లిన పేర్ని నాని

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** నేడు ఏలూరుదెందులూరు మధ్య ఉన్న సహారా గ్రౌండ్స్ లో సీఎం జగన్ సిద్ధం సభ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా, సిద్ధం సభ కోసం మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని బస్సు డ్రైవర్ గా మారారు. ఆయన మచిలీపట్నం నుంచి వైసీపీ కార్యకర్తలతో కూడిన బస్సును స్వయంగా నడుపుతూ ఏలూరు తీసుకెళ్లారు. ఈ బస్సులో పేర్ని నాని తనయుడు పేర్ని కిట్టు (పేర్ని కృష్ణమూర్తి) కూడా ఉన్నారు. పేర్ని కిట్టుకు మచిలీపట్నం వైసీపీ టికెట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. పేర్ని నాని గతంలో రవాణా శాఖ మంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఇవాళ ఆయన నేషనల్ హైవేపై ఎలాంటి తడబాటు లేకుండా సాఫీగా బస్సు నడిపారు. వైసీపీ లోగో ఉన్న టీషర్టు, వైసీపీ రంగు లున్న టోపీ ధరించిన పేర్ని నాని. రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాల్లోని వారికి అభివాదం చేస్తూ ఉత్సాహంగా కనిపించారు.

# ఒక్క ఛాన్స్ తో ప్రజలను ముంచిన జగన్

- విమర్శించిన కన్నా లక్ష్మీ నారాయణ
- అబద్ధాలతో జగన్ గత ఎన్నికల్లో గెలిచారు
- రాష్ట్రాన్ని కొల్లగొట్టిన జగన్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** బ్రిటీష్ వారికంటే దారుణంగా సీఎం జగన్ రెడ్డి తయారయ్యారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ విమర్శలు గుప్పించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వ్యాపారం పేరుతో భారత్‌కు వచ్చి, సొంత సైన్యం ఏర్పాటు చేసుకొని బ్రిటీష్ వారు మొత్తం దేశాన్ని ఆక్రమించి ఇక్కడి సంపద కొల్లగొట్టారన్నారు. అదే విధంగా జగన్ రెడ్డి జైలు నుంచి బయటకు వచ్చాక ఎలాగైనా రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని గత ఎన్నికల్లో నోటికొచ్చిన అబద్ధాలన్నీ చెప్పారన్నారు. మోసపు హామీలతో ఒక్క ఛాన్స్ అని ప్రజల్ని నమ్మించి, ముఖ్యమంత్రి అయ్యాక వారి తలల మీద కూర్చున్నారని మండిపడ్డారు. తన అధికారం, సంపదలో వాటా అడుగుతారని ఆఖరికి సొంత తల్లి, చెల్లిని కూడా తరిమేశారన్నారు. తండ్రి తర్వాత తండ్రి అయిన బాబాయ్‌ను చంపించడానికి కూడా వెనుకాడలేదన్నారు. భారతదేశంలో తానే గొప్ప ధనవంతుడిని కావాలన్న తన కోరికను నెరవేర్చుకోవడానికి రాష్ట్రాన్ని లూఠీ చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి విచ్చలవిడి దోపిడీ, అధికారం తలకెక్కిన అహంకారంతో వైసీపీ నేతలు పక్కచూపులు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తరుపున పోటీచేయడానికి ఎవరూ దొరక్క జగన్ రెడ్డి తన పార్టీని మూసేసి రాష్ట్రం విడిచి పారిపోవడం ఖాయమని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలు చేశారు.





# కోటి రూపాయల బీమా సొమ్ము కోసం సూపర్ స్కెచ్..!

- తూర్పుగోదావరి జిల్లాలో ఘటన
- చనిపోయినట్లుగా అందరిని నమ్మించాడు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అప్పుల ఊబిలో కూరుకుపోయి వాటిని తీర్చడానికి తాను చనిపోయినట్లు ఓ చిత్రమే తీసేంత స్థాయిలో స్కెచ్ వేశాడు. బీమా సొమ్ము కోసం చనిపోయినట్లు నమ్మించాలని అనుకున్నాడు. పథకం బెడిసికొట్టి పోలీసులకు అడ్డంగా దొరికాడు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వీరంపాలెంలో ఈ నెల 26న గుర్తుతెలియని వ్యక్తి మృతి కేసులో మిస్టరీని పోలీసులు ఛేదించారు. పోలీసుల వివరాల ప్రకారం. కేతమళ్ల వెంకటేశ్వరరావు అలియాస్ పూసయ్య వీరంపాలెంలో ధాన్యం వ్యాపారి. వివిధ అవసరాలకు తీర్చలేనన్ని అప్పులు చేసాడు. దీంతో ఓ ప్లాన్ రచించాడు. చనిపోయినట్టు చిత్రీకరించుకుని కొన్నాళ్లు అజ్ఞాతంలోకి వెళితే తన పేరిట కోటి రూపాయల బీమా సొమ్ము వస్తుందని భావించాడు. ప్రమాదవశాత్తు మరణించినట్టు అందరినీ నమ్మించడానికి ప్రణాళిక రూపొందించాడు. అతడి స్థానంలో వేరే మృతదేహాన్ని ఉంచి ఎవరూ గుర్తించకుండా చేయాలని భావించాడు. ఆ తర్వాత గుర్తుతెలియని మృతదేహం కోసం రాజమహేంద్రవరం గ్రామీణం మోరంపూడికి చెందిన ఇద్దరు యువకులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. పాత బొమ్మూరులో ఈ నెల 23న ఓఎన్జీసీ ఇంజినీర్ నెల్లి విజయరాజు అనే వ్యక్తి మరణించారు. కుటుంబీకులు మరుసటిరోజు స్థానిక శ్మశానవాటికలో మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. విషయం తెలుసుకున్న ఇద్దరు యువకులూ పూడ్చిపెట్టిన శవపేటిక నుంచి విజయరాజు మృతదేహాన్ని దొంగిలించి, వీరయ్య చెప్పిన ప్రకారం వీరంపాలెం తీసుకెళ్లి ఓ పొలంలోని ట్రాన్స్ ఫార్మర్ వద్ద పెట్రోలు పోసి తగలబెట్టారు. పూసయ్య పాదరక్షలు, సెల్ఫోన్ను అక్కడే విడిచి పెట్టి పరారయ్యారు. అక్కడ లభించిన ఆధారాలను బట్టి మృతదేహం పూసయ్యదేనని గ్రామస్థులు భావించి పోస్టుమార్టం కోసం తరలించారు. పోస్టుమార్టం రిపోర్టులో డెడ్‌బాడీ పూసయ్యది కాదని తేలడంతో పోలీసులు తమదైనశైలిలో దర్యాప్తు చేపట్టారు. స్థానిక పరిస్థితులను యువకులిద్దరూ పూసయ్యకు ఎప్పటికప్పుడు ఫోన్లో చెప్పేవారు. ఈ క్రమంలో పూసలయ్య, అతనికి సహకరించిన ఇద్దరు యువకులును అదుపులోకి తీసుకున్నారు. గుర్తుతెలియని యువకులు ఎవరో పొలంలో ఓ మృతదేహాన్ని కాలుస్తుండగా తాను అడ్డుకున్నానని, దీంతో వారు తనను కొట్టి ఆటోలో తీసుకెళ్లి దూరంగా తుప్పల్లో పడేసినట్టు పూసయ్య మరోకథ చెప్పుకొచ్చాడు. అయితే, అతడి శరీరంపై గాయాలు లేకపోవడం అనుమానాలకు తావిచ్చింది. దీంతో పోలీసులు తమదైన శైలిలో విచారించగా అసలు విషయం చెప్పాడు.

# కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి

- షర్మిలపై విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు
- మోదీ గాడు అనడం పొరపాటు
- ఇలాంటి మహిళ పీసీసీ అధ్యక్షురాలా?



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల నిన్న దేశ రాజధాని ఢిల్లీలో ప్రత్యేక హోదా కోసం ధర్నా చేసిన సంగతి తెలిసిందే. ధర్నా సందర్భంగా ఆమె తన ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. అప్పటివరకు మోదీ గారు అంటూ వ్యాఖ్యలు చేసిన షర్మిల. రూ.46 లక్షల కోట్ల బడ్జెట్ ప్రకటించినా అందులో ఏపీకి ఏం చేశారు మోడీ గాడు అంటూ పొరపాటున వ్యాఖ్యానించారు. ఆ తర్వాత వెంటనే తప్పు గ్రహించి మోడీ గారు అని పేర్కొన్నారు. అయితే, షర్మిల వ్యాఖ్యలను ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తప్పుబట్టారు. దేశ ప్రధానమంత్రి గారి పట్ల వాడు, వీడు అని అసభ్య పదజాలం వాడడం షర్మిల రాజకీయ దివాలాకోరుతనం అంటూ విమర్శించారు. ఇలాంటి ఒక మహిళను పీసీసీ అధ్యక్షురాలిగా చెప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిగ్గుపడాలని విష్ణువర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు.

# జగన్ భస్మాసురుడు

- సిద్ధం సభను విమర్శించిన అచ్చెన్నాయుడు
- అబద్ధాల పునాదులపై పాలన సాగిస్తున్నారు




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం జగన్ దెందులూరు సిద్ధం సభలో చేసిన వ్యాఖ్యలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పందించారు. దెందులూరు సభలో జగన్ చెప్పినవన్నీ అబద్ధాలేనని కొట్టిపారేశారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రజా సునామీలో జగన్ కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. 57 నెలల్లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి మాపై నిందలు వేస్తారా అని మండిపడ్డారు. వైసీపీ పాలనలో పన్నులు, చార్జీల పెంపుతో ప్రతి కుటుంబంపై రూ.8 లక్షల భారం పడుతోందని అచ్చెన్నాయుడు వివరించారు. మూడు రాజధానుల పేరుతో ప్రజా రాజధాని అమరావతిని చంపేశారని ధ్వజమెత్తారు. తల్లి, చెల్లిని తరిమేసిన జగన్ మహిళా పక్షపాతా అని నిలదీశారు. అబద్ధాల పునాదుల మీద జగన్ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. జగన్ తాను అర్జునుడ్ని అని చెప్పుకుంటున్నారని, వాస్తవానికి ఆయన భస్మాసురుడు అని ఎద్దేవా చేశారు. యుద్ధానికి ముందే జగన్ ఓటమిని ఒప్పుకున్నారని వ్యాఖ్యానించారు.





# చంద్రబాబు ఉచ్చులో షర్మిల

- వైఎస్ కుటుంబంలో చంద్రబాబు చిచ్చు
- షర్మిల రాజకీయ శత్రువు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శనాస్త్రాలు సంధించారు. వైఎస్సార్ కుటుంబంలో చంద్రబాబు చిచ్చుపెడుతున్నారని అన్నారు. వైఎస్సార్ కుటుంబంలో చీలికలు రావడానికి ముఖ్య కారకుడు చంద్రబాబేనని, షర్మిల కూడా చంద్రబాబు ఉచ్చులో పడ్డారని పెద్దిరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఉచ్చులో ఉన్నంత కాలం షర్మిలను తాము రాజకీయ శత్రువుగానే భావిస్తామని స్పష్టం చేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక చంద్రబాబు కుట్ర ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో చచ్చిపోయిందని కాంగ్రెస్ లో ఉన్నవాళ్లంతా ఎప్పుడో వైసీపీలోకి వచ్చేశారని వివరించారు. రఘువీరా, షర్మిల, గిడుగు రుద్రరాజు, కేవీపీ. ఈ నలుగురు మాత్రమే చచ్చిన కాంగ్రెస్ పార్టీని మోస్తున్నారని ఎద్దేవా చేశారు.


# జగన్ సర్కార్ బహిరంగ చర్చకు సిద్ధమా..!

- సలహాదారులను రాజ్యాంగేతర శక్తులుగా మార్చారు
- సలహాదారుల ఖర్చులపై వైసీపీ దుష్ప్రచారం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సలహాదారులనే వ్యవస్థను ఏర్పాటు చేసిన వైసీపీ వారిని రాజ్యాంగేతర శక్తులుగా మారుస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సలహాదారుల వ్యవస్థపై వారిపై పెట్టిన ఖర్చుల అంశాన్ని ప్రస్తావిస్తే సమాధానం చెప్పని వైసీపీ అర్థం లేకుండా దుష్ప్రచారం చేస్తోందని ఫైర్ అయ్యారు. సలహాదారుల వ్యవస్థపై బహిరంగ చర్చకు సిద్ధం అంటూ సవాల్ చేసిన ఆయన.. ఇష్టం వచ్చినట్టు సలహాదారులను నియమిస్తున్నారని కోర్టులు కూడా తప్పు పట్టింది. మాది బుకాయింపు కాదు.. వైసీపీదే బరితెగింపు. ఫ్యాక్ట్ చెక్ లో ఓ రకంగా.. వైసీపీ సోషల్ మీడియాలో మరో రకంగా వివరాలిస్తారు. సీఎం జగన్‌కు ఉపన్యాసాలు రాసిచ్చే సలహాదారుకు రూ. 2.20 లక్షల మేర జీతం ఇస్తున్నారు. కానీ, మంత్రికి బేసిక్ జీతం రూ. 14వేలు. మరో సలహాదారుకు అవసరానికి మించిన సెక్యూర్టీ అంటూ విమర్శలు గుప్పించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ నిధులను సలహాదారుని కార్యాలయం అద్దె నిమిత్తం చెల్లిస్తున్నారని ఆరోపించారు నాదెండ్ల.. యువత, ఉపాధి కోసం వినియోగించాల్సిన నిధులను సలహాదారుల అద్దె కోసం వినియోగిస్తారా..? సలహాదారులకు ప్రొటోకాల్ ఖర్చులు కూడా ఇస్తున్నారు. సలహాదారులకు ప్రొటోకాల్ ఖర్చులేంటీ..? రాజ్యాంగంలో ప్రొటోకాల్ ఎవరికివ్వాలోనని స్పష్టంగా ఉంటుంది. సలహాదారులకు ప్రొటోకాల్ ఏంటీ..? 55 నెలల్లో ఎంత మంది సలహాదారులను నియమిస్తున్నారు. ఈ సలహాదారులు ఏం సలహాలిస్తున్నారు..? సలహాదారుల నియామకంలో కొత్త పాలసీ తెస్తున్నామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. సలహాదారుల పాలసీ ఏమైంది..? సలహాదారుల క్వాలిఫికేషన్లు ఏంటీ..? అంటూ వరుసగా ప్రశ్నల వర్షం కురిపించారు. మేం అడిగిన వివరాలు.. మా డిమాండ్లను వైసీపీ చెప్పడం లేదన్నారు.. సలహాదారుల విషయంలో నా లెక్క తప్పైతే.. ఆ వివరాలు ఇవ్వాలి కదా..? అని సవాల్ విసిరారు. గుట్టు చప్పుడు కాకుండా ఇంకెంత మంది సలహాదారులకు జీతాలు పెంచి ఉంటారో తెలియాల్సి ఉందన్నారు.

# యాత్రలో షర్మిలను లేపేసారా అన్నా..!




**ఆంధ్రప్రదేశ్ , విశాలభారతి:** ఎన్నికలలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి ఉన్న అన్ని వనరులను వాడుకుంటూ ముందుకెళ్తున్నారు సీఎం జగన్. 2019 ఎన్నికలలో ఒక్క ఛాన్స్ అంటూ యాత్రలు చేసిన జగన్ 2024 ఎన్నికలలో తాను చేసిన యాత్రలను మరోసారి వెండి తెర మీద చూపిస్తూ మరో ఛాన్స్ అడగడానికి సిద్ధం అయ్యారు. అయితే జగన్ గతంలో జరిగిన యాత్రను మొత్తం చూపిస్తున్నారా..లేక ప్రజలు గుర్తుంచుకోవలసిన వరకే చూపిస్తున్నారా.. అనేది మూవీ విడుదలైన తరువాతనే తెలుస్తుంది. ఈ యాత్రలో జగన్ కు తోడు నీడగా తన సోదరి షర్మిల కూడా ఉన్నప్పటికీ చిత్ర యూనిట్ విడుదల చేసిన ట్రైలర్ లో మాత్రం ఎక్కడ షర్మిల జాడ కనపడలేదు. యాత్ర ట్రైలర్ లో.. ఎన్నికలు అయిపోయాక జనాలను మోసం చేసి నా క్రెడిబిలిటీ పోగొట్టుకోలేను అన్నా అంటూ జగన్ పాత్ర చెప్పే ఒక డైలాగ్ రేపటి నుండి ప్రత్యర్థి పార్టీలకు ఆయుధాన్ని అందినట్టే భావించాలి. దీనికి కారణంలేకపోలేదు. జగన్ ప్రతిపక్షంలో చేసిన పాదయాత్రలో నేను అధికారంలోకి వస్తే రాజధానిని ఇక్కడి నుండి మార్చేస్తా అంటూ టీడీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవము లేదు. నేను ఇక్కడే ఇల్లు కూడా కట్టుకున్నాను. మన రాజధాని ఇక్కడే ఉంటుంది అంటూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగన్ ఇచ్చిన మాట అధికారంలోకి వచ్చాక ఏమైందో అందరికి తెలిసిన చరిత్రే. అలాగే నాకు ఒక్క ఛాన్స్ ఇస్తే వచ్చే ఎన్నికలలో లోపు రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం చేసి ఎన్నికలకు వెళతాను. అప్పుడే ప్రజల ముందుకు వచ్చి ఓటడుగుతాను అంటూ జగనన్న ఇచ్చిన హామీ ఎటుపోయిందో ?ఎన్ని ప్రాణాలను బలి తీసుకుందో ?నిత్యం వార్తలలో చూస్తూనే ఉన్నాం. ఇదేనా అన్నా క్రెడిబిలిటీ అంటే, అంటూ వైసీపీ కి విమర్శలు మొదలవుతాయి. అలాగే గత ఎన్నికల ముందు నారాసుర రక్త చరిత్ర, కోడికత్తి వేటు అంటూ అల్లిన కట్టుకథకు ఈ యాత్రలో క్లైమాక్ ఉంటుందా..? అన్నా అంటూ అప్పుడే సోషల్ మీడియాలో కౌంటర్లు పేలుతున్నాయి. అలాగే ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా జగన్ విజయం వెనుక ఖచ్చితంగా షర్మిల కష్టం ఉంది. మరి యాత్ర ట్రైలర్ చూస్తుంటే షర్మిలను ఎడిటింగ్ లో లేపేసారా..? అన్నట్లుగా ఎక్కడ షర్మిల కనపడలేదు వినపడలేదు. దీనితో ట్రైలర్ చూస్తుంటే "చెల్లి యాదికొస్తుందే" అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్



# లైసెన్స్ ఒకరిది వ్యాపారం మరొకరిది

- అట్టహాసంగా మద్యం వ్యాపారం
- ఇష్టానుసారంగా సిండికేట్ వ్యవహారం




**భద్రాచలం, విశాలభారతి:** డివిజన్ ఏరియా ఏజెన్సీ ఫిఫ్త్ షెడ్యూల్ అవటం వలన మద్యం వ్యాపారాన్ని చేసుకునేందుకు ప్రభుత్వం గిరిజనులకు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవాలని కోరిన పిదప ఆదివాసీలు పేరున మద్యం షాపులను పొందడం జరిగింది. ఇది ప్రజలకు తెలిసిన విషయం కానీ అసలు విషయం ఏమిటంటే ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో పీసా చట్టం ప్రకారం. ఆదివాసీలు మద్యం వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం చట్టపరంగా అనుమతులు ఇచ్చింది కానీ దీనికి భిన్నంగా పిసా చట్టం అమల్లో ఉన్న కూడా కొంతమంది గిరిజనేతర బడా వ్యాపారస్తులు లక్షల్లో పెట్టుబడి పెట్టి ఆ మద్యం షాపులను దక్కించుకున్నారు ఆదివాసి లైసెన్స్ మీద గిరిజనేత్తర బడా వ్యాపారస్తులు మద్యం వ్యాపారాన్ని యదేచ్ఛగా భద్రాచలం దుమ్ముగూడెం చర్ల వెంకటాపురం. లలో మద్యం షాపులను ఏర్పాటు చేసుకొని చట్టాన్ని ఉల్లంఘించి దర్జాగా వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తున్నారు. ఇంత బలమైన చట్టం ఉల్లంఘన జరుగుతుంటే సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టనట్టుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది. సాధారణమైన ఆదివాసీలు నష్టపోవటమే కాక ఎస్సీ సామాజిక వర్గం కూడా భారీగా నష్టపోవడం జరుగుతుంది. చిన్న తప్పు జరిగితేనే స్టేషన్లో వేసి సామాన్యులను చితకబాదే పోలీస్ యంత్రాంగం ఎక్సైజ్ శాఖ ఇంత బలమైన పిసా చట్టాన్ని అతిక్రమించి ఏజెన్సీ చట్టాన్ని తమ చుట్టాలుగా చేసుకొని చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ మద్యం అమ్మకాలను చేపడుతుంటే ఏజెన్సీ చట్టాలకు తుట్లు పడుతుంటే అధికార యంత్రాంగం ఏం చేస్తున్నారని ఆదివాసీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఏజెన్సీ చట్టాలకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన చెందుతున్నారు. ముడుపులతో చట్టం గొంతు నొక్కేస్తున్నారని. పలువురు ఆవేదన చెందుతున్నారు. కంచె చేను మేస్తేఎలా అని అభిప్రాయపడుతున్నారు. లైసెన్స్ పొందిన ఆదివాసీలు మద్యం వ్యాపారం చేయకుండా బడా వ్యాపారస్తులకు వ్యాపారం చేసేందుకు సహకరించడం సరైన విధానం కాదని మేధావి వర్గం అంటున్నారు.

# ఆదర్శమూర్తికి అశ్రునివాళి

నివాళులు అర్పిస్తున్న బీఎస్పీ జిల్లా నాయకులు ఇసంపల్లి



**భద్రాచలం, విశాలభారతి:** 2014 స్థానిక సంస్థ ఎన్నికల్లో భద్రాచలం నియోజక వర్గం లోని 5 మండలాలకు జడ్పిటిసి లను నిలబెట్టి ఎన్నికలకు ప్రతీ మండలానికి 50000 కరపత్రాలు టోపీలు ప్రచారానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలు ఆ రోజుల్లోనే సమకూర్చిన బహుజన ముద్దు బిడ్డ, మహానుభావుడు తడికపల్లి నరసింహా రావు అని బి.ఎస్.పి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఇసంపల్లి నరసింహారావు అన్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంపీటీసీగా చర్ల మండలంలో నిలబడిన అరుణ విసంపల్లి w/o నరసింహారావుకి 2000 లకు పైగా ఓట్లు సాదించన ఘనత తడికపల్లి నాయకత్వ శ్రమ ఫలితమేనని ఆయన అన్నారు. అంతేకాకుండా చర్ల మండలం లో ఎంపిటిసి అభ్యర్థిగా నాగమణి కూడా బీఎస్పీ నుండి బరిలో నిలిపారని గుర్తు చేసుకున్నారు. అట్టి బహుజన సామాజిక దృక్పథం కలిగిన మహనీయున్ని స్మరించుకోవడం ఆనందదాయకమైన ప్రోత్సాహమేనని ముందు తరాల వారికి ఆయన జీవితం మార్గదర్శకమనీ బీఎస్పీ సీనియర్ నాయకులు విసంపల్లి నరసింహ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ ఘన సన్మానం

ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్

**గరిడేపల్లి ,విశాలభారతి:** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఈరోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు సైదా నాయక్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ దంపతులకు ఘనంగా ఆత్మీయ సన్మానం చేసి మేమంటూ అందజేశారు సర్పంచ్ ఐదు సంవత్సరాల పదవీకాలంలో పాఠశాలలో ఏ సమస్య ఉన్న ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాల అభివృద్ధి కొరకు పాటుపడ్డారని గతంలో ప్రైమరీ పాఠశాలలో సౌకర్యాలు తక్కువగా ఉన్న గ్రామ సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలలో సమస్య లేకుండా కొంతమంది దాతలు మరియు వారి సొంత ఖర్చులతోడ్రాయింగ్స్ స్వతంత్ర సమరయోధుల పెయింటింగ్ పాఠశాలకు ఏ సమస్య ఉన్నా కూడా తన సొంత సమస్య లాగా భావించి పాఠశాలకు అభివృద్ధికి తోడ్పడ్డారని ఈరోజు తాజా మాజీసర్పంచ్ వీరం రెడ్డి లక్ష్మీశంబిరెడ్డిని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు అదేవిధంగా మాజీ విద్యా కమిటీ చైర్మన్ అమరావరపుమరియమ్మ ని కూడా మెమొంటో అందజేసి ప్రత్యేక శాలువాతో సన్మానం చేశారు మాజీసర్పంచ్ మాట్లాడుతూ మాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 5000 రూపాయలు జీతం గా ఇచ్చిన కూడా అదే పైసలు పెట్టి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం కొరకు అదే జీతంతో ఐదు సంవత్సరాలుప్రతి నెల 5000 ఇచ్చి విద్యా వాలంటీర్ గా పెట్టి విద్యార్థుల అభివృద్ధి కొరకు పాఠశాల అభివృద్ధి కొరకు పాటు పడ్డామని అన్నారు పదవి ఉన్నా లేకున్నా పాఠశాల అభివృద్ధి కొరకు మేము సతీసమేతంగా ఏ సమస్య ఉన్నా కూడా మా సొంత సమస్య లాగా భావించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు టి రజిత గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక అంగన్వాడి టీచర్ సుగుణ ఆయా నరసమ్మ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టాలెంట్ టెస్ట్ ని విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు

**నెల్లికూతురు, విశాలభారతి:** పదవ తరగతి విద్యార్థుల భయందోళనలు పోగిట్టాడానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టాలెంట్ టెస్ట్ కరపత్రాలని నెల్లికూతురు మండలంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు మాట్లాడుతూ.. ఈ టాలెంట్ టెస్ట్ పదవ తరగతి వారికి ఉపయోగంగా ఉంటుంది అని అన్నారు. పరీక్ష పేపర్ ని మేదావుల చేత తయారు చేయబడుతుంది అని తెలిపారు. ఇందులో జిల్లా స్థాయి లో ప్రధమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఎస్ఎఫ్ఐ అంటే పోరాటాలే కాదు. ఇలాంటి అభినందనీయ కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ టాలెంట్ ప్రతిభ కనబరిచి గవర్నమెంట్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948154021 సంప్రదించగరు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మహేష్, వినయ్, ప్రవీణ్, యశ్వంత్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన గద్దర్ అవార్డులను స్వాగతిస్తున్నాం

కాంగ్రెస్ నేత వేముల గోపీనాథ్



**శాలిగౌరారం, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన గద్దర్ అవార్డులను తెలంగాణ ఉద్యమకారులంగా స్వాగతిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ గద్దర్ అవార్డులను నెలకొల్పినందుకు సీఎం రేవంత్ రెడ్డిని, తెలంగాణ ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యమకారులంగా ప్రశంసిస్తున్నామన్నారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా గుర్తింపు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని,గద్దర్ పాటలు సమాజ మార్పు కోసం, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఎంతో దోహదపడ్డాయని గద్దర్ పేరిట అవార్డులు ఇవ్వడం అంటే ఆయన చేసిన త్యాగాని, కృషిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందని, ప్రతి ఒక్కరూ స్వాగతించాలన్నారు.

# ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు

ఏడూళ్ళ బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య



**పినపాక, విశాలభారతి :** మండల సరిహద్దు ప్రాంతం గోవిందాపురం గ్రామంలో వాహనాల తనిఖీల్లో భాగంగా ఏడూళ్ళ బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య వాహనాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు వాహన నియమాలు పాటించాలని అన్నారు. వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా హెల్మెట్ ను ధరించాలని తెలిపారు. వాహనానికి, వాహనానికి మధ్య దూరం పాటిస్తూ గమ్యస్థానాలకు చేరాలని తెలిపారు.



# ఎంఈఓకి సమ్మె నోటీస్ సమర్పిస్తున్న కార్మికులు

**భద్రాచలం, విశాలభారతి:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని, ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె , గ్రామీణ బందును జయప్రదం చేద్దామని సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు పిలుపునిచ్చారు. ఈ విషయంపై మధ్యాహ్న భోజన కార్మికులు భద్రాచలం మండల ఎంఈఓ సమ్మయ్యకు సమ్మె నోటీసును అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా. గడ్డం స్వామి. ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మె , గ్రామీణ బంధు కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు కూడా భాగస్వామ్యం అవుతారని, ప్రత్యక్షంగా సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి నిర్వీర్యం చేసిందని అన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించే విధంగా చట్టం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలలుగా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గత రెండు నెలలుగా కార్మికులకు ఇవ్వవలసిన జీతాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులు పనిచేస్తున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కూడా సమ్మె నోటీసులు అందించటం జరిగింది.. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు పి శివమ్మ, ఎం రాజేశ్వరి, ఎం సత్యవేణి, సిహెచ్ రమాదేవి, సిహెచ్ దమయంతి, అక్కల జ్యోతి, లక్ష్మి, నాగమణి, సుధా తదితరులు పాల్గొన్నారు.



# భూక్యా ప్రవీణ్ పై బహిష్కరణ వేత్తివేయాలి

- గిరిజన బిడ్డ ప్రవీణ్ నాయక్ రాజకీయ ఎదుగుదల ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు
- కష్టపడి పనిచేసే నాయకుల్ని పార్టీ కాపాడుకోవాలి

**బయ్యారం, విశాలభారతి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి జగత్రావుపేట ఎంపీటీసీ మోహన్ జీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ పై డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి పెట్టిన బహిష్కరణన సరైన పద్ధతి కాదని, ప్రవీణ్ నాయక్ నిజంగా ఏదైనా తప్పు చేసి ఉంటే ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో చేర్చించి ఆ అంశంలోని నిజ నిజాలను తెలుసుకొన్న తరువాత తగిన చర్యలు చేపట్టాలి, కానీ ఇలాంటి విషయాలు ఏవి కూడా పట్టించుకోకుండా, కేవలం కొందరు నాయకుల చెప్పుడు మాటలు విని ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవడం వలన భవిష్యత్తు లో జరగబోయే ఎంపీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలపై ప్రభావం పడే అవకాశం ఉందని వరన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని ఇరువురు గల నాయకులను సమన్వయ పరుస్తూ ముందుకు సాగాలని లేని పక్షంలో అధిష్టానాన్ని ఆశ్రయించి జిల్లా అధ్యక్షులపై పిర్యాదు చేసి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ర్యాలీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యంపిటీసిలు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**తొర్రూరు, విశాలభారతి:** పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓగా వెంకట వరప్రసాద్, హెచ్ఎంగా వర్ష, తదితర విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి లక్ష్యాలలో ఏర్పరచుకొని కష్టపడి చదవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని, కష్టపడి చదివి సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదగాలని తెలిపారు. చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, చంద్రమౌళి, యాకస్వామి, పోలోజు శ్రీనివాస్, లింగమూర్తి, వీరేశం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

**తొర్రూరు, విశాలభారతి:** జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోడలు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, అనాధ మైనార్టీ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్జాల వర ప్రసాద్, చిన్నాల కిషన్ యాదవ్, తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 113 మంది 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ తో పాటు పరీక్ష సామాగ్రిని ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తండ్రి మామిడాల తిరుపతిరెడ్డి ల చేతుల మీదుగా పంపిణీ చేసి, మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మదినాలు సామాజిక సేవా కార్యక్రమాలకు నాందిగా మారడం గర్వకారణం అని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేపట్టడం, సుమారు 500 మందికి అన్నదానం మంచి పరిణామమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభ్యున్నతికి అందరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు హ నుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ కి ప్రింటర్ వితరణ

**అశ్వాపురం, విశాలభారతి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1992 93 బ్యాచ్ 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అయిన నల్లపాటి నాగేశ్వరరావు తండ్రి నల్లపాటి వెంకట నర్సయ్య జ్ఞాపకార్ధంగా సుమారు 20 వేల రూపాయల ప్రింటర్ ను మిత్ర బృందం ఆధ్వర్యంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జి. యోగితావేణీ ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో బహుకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండే సేవ భావంతో ముందుకు సాగాలి అని ప్రధాన ఉపాధ్యాయులు పిల్లలను మీరు కూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉన్న ఊరిని, చదువుకున్న పాఠశాలను, మరవకూడదని వాసన లేని పువ్వు ఏ విధంగా ఆకర్షించబడదో వ్యక్తిత్వం లేని వ్యక్తి మానవత్వం లేని మనిషి సమాజంలో రాణించలేరు అని తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మిత్రబృందం సభ్యులు నల్లపాటి నాగేశ్వరరావు,గరికపాటి అంజన్ రావు, కొర్లకుంట శ్రీనివాసరావు, తాడ బోయిన వెంకటేశ్వర్లు, జగన్మోహన్ రెడ్డి, సీనియర్ పూర్వ విద్యార్థులు గాదె కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సహకారంతో ముందుకు సాగుదామన్న ప్రభుత్వ విప్

**కురవి, విశాలభారతి:** ఆత్మీయంగా పలకరించి, ఆలింగనం చేసుకొని సాదరంగా ఆహ్వానించారు. సమస్యలను సావదానంగా విన్న అనంతరం మళ్ళీ త్వరలోనే ఒకసారి కలుద్దామని, కూలంకషంగా చర్చిద్దామని, సమస్య పరిష్కారానికి, ఇంటిస్థలాల మంజూరుకు తాను తప్పకుండా సహకరిస్తానని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ మాట ఇచ్చారు. పరస్పర సహకారంతో ముందుకు సాగుదామని చెప్పి వీడ్కోలు పలికారు. జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారాని ప్రత్యేకచొరువ చూపుతానని మాటిఇచ్చిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ కు టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ తోపాటు కురవి మండలానికి చెందిన జర్నలిస్ట్ లందరూ దన్యవాదాలు తెలిపారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily





# గణిత సామర్థ్యాల పోటీలు

**దేవరుప్పుల, విశాలభారతి :** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి మౌలిక భాషా గణిత సామర్థ్యాల మండల స్థాయి పోటీలను ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం జ్యోతి ప్రజ్వలన చేసి ఎఫ్ఎల్ఎన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు సంవత్సరం పాటు నేర్పించిన చదవడం రాయడం కథల పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని,ఈ పోటీలను విద్యార్థులు పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని,ఉపాధ్యాయులు బోధించే అంశాలను అవలోకనం చేసుకొని వాటిని నిత్యజీవితంలో ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సిహెచ్ ఉపేందర్, ఎంపీటీసీ తోటకూరి రేణుక కిష్టయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత, రాజారెడ్డి, కాంప్లెక్స్ కార్యదర్శులు అంబటి అంజయ్య, మర్యాల రమేష్, జడ్పీఎస్ఎస్ దేవరుప్పుల ప్రధానోపాధ్యాయులు రాజేంద్ర కుమార్, విషయ నిపుణులు ప్రభాకర్, బాలనర్సయ్య, రాజేంద్రప్రసాద్, కిరణ్, హరిప్రసాద్, జడ్జిమెంట్ గా సుకుమారి, గోవర్ధన్ రెడ్డి, సిఆర్పి లు బుర్ర యాకస్వామి, రామ చందర్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి
- సైబర్ సెక్యూరిటీ ఇన్ స్పెక్టర్ లక్ష్మినారాయణ



**సూర్యాపేట, విశాలభారతి:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు శనివారం సూర్యాపేట రూరల్ పరిధిలోని పీజీఎఫ్ నర్సింగ్ కళాశలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ పై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, మొబైల్ ఫోన్ కు, ఈమెయిల్ కు వచ్చే మెసేజ్ ల పట్ల, ఏదయినా సోషల్ మీడియాకు సమాచారానికైనా స్పందించకుండా అప్రమంతంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లకు క్రెడిట్ కార్డ్ ల పరిమితి పెంచుతామని వచ్చే సందేశాలకు ఎవరు నమ్మి స్పందించవద్దన్నారు. వివిధ కంపెనీల నుంచి క్రెడిట్ కార్డ్ పొందేందుకు అర్హత సాధించినట్లు వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డులను స్వైపింగ్ చేసే సమయంలో పిన్ నెంబర్ను ఎవరికి తెలపకూడదని స్వయంగా వారే నమోదు చేసుకోవాలన్నారు. తమ క్రెడిట్ /డెబిట్ కార్డులను అపరిచిత వ్యక్తులకు,సొంత వారికి సైతం ఇవ్వకూడదన్నారు. కొన్ని రకాల టార్గెట్ టాస్కులతో ఫోన్లకు చేస్తూ సైబర్ నేరగాళ్లు మెసేజ్ లను చేస్తున్నారు. నాకు అనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంస్టాగ్రామ్ ఖాతాలో ఫాలో అవుతూ వాటి స్క్రీన్ షాట్లను పంపి నగదు అందజేస్తామని వచ్చే పోస్టులు అవాస్తవ సందేశాలను నమ్మకూడదన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ ఎస్ ఐ బాలు నాయక్, కళాశాల ఉపద్యాయులు , విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జడ్జిని సన్మానించిన ఎస్ఐ

**దేవరుప్పుల విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర హై కోర్టు జడ్జి జే.శ్రీనివాస రావునీ పాలకుర్తి మండలకేంద్రంలోని మిషన్ భగీరథ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం అయన్ని శాలువాతో మండల ఎస్సై కొంగరి శ్రావణ్ కుమార్ సన్మానించారు.



# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు దేవరుప్పుల మండలం,సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాం ఆధ్వర్యంలో కేకును కోసి,వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, సీతారాంపురం మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి పాండుకృష్ణ, మండల బీసీసెల్ అధ్యక్షుడు కాశబోయిన గణేష్, మండల ఎస్సీసెల్ ఇనుముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు బోనగిరి యాకస్వామి, పార్టీ సీనియర్ నాయకులు సురంజన్ రెడ్డి,సైదులు రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# త్రాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలి

- జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్
- జిల్లా అభివృదే లక్ష్యంగా పనిచేయాలి

**సూర్యాపేట, విశాలభారతి :** జిల్లాలో సాగు, త్రాగు నీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని జెడ్పి చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ అన్నారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఈ యాసంగిలో 3 లక్షల 67 వేల ఎకరాలలో వరి పంట సాగు ఉందని సాగు నీరు కొరకు రైతాంగం ఇబ్బంది పడకుండా పంట చేతికి అందే వరకు సాగునీరు అందించాలని అన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీరు అందక ఇబ్బందులు రావద్దని ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ,పంచాయతీ అధికారులను ఆదేశించారు. తదుపరి సభ్యలతో కలసి 2024 25 సంవత్సరానికి సంబంధించిన జెడ్పి బడ్జెట్ ను ఆమోదించారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అన్ని శాఖలు దృఢసంకల్పంతో పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్.పి. వైస్ చైర్మన్ గోపాగాని వెంకట నారాయణ, సి.ఈ.ఓ సురేష్, డిఆర్డీఓ కిరణ్ కుమార్, డి డబ్ల్యూ వో జ్యోతి పద్మ, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు

**చిట్యాల, విశాలభారతి:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలని చిట్యాల మండలంలోని వారి స్వగ్రామం ఉరుమడ్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా తనయుడు గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కి బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో మహిళలు కోలాట కళా ప్రదర్శనతో స్వాగతం పలికి గజమాలతో శాలువాలతో సన్మానించి గుత్తా అభిమానులు, కార్యకర్తలు, మహిళలు, పెద్దలు, గ్రామ ప్రజలు, గుత్త యువసేన నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బుద్ధుడు మాట్లాడుతూ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజాసేవలో ప్రజలకు చేరువగా సేవలు అందిస్తూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ పేద విద్యార్థులకు, నిరుపేదలకు, నిరుద్యోగులకు భరోసానందిస్తూ విశేషమైన సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి గౌడ్, సీనియర్ నాయకులు రూపాని యాదయ్య, జన్నపాల శ్రీను, యువజన నాయకులు పాకాల దినేష్, మాజీ ఎంపిటీసీ మర్రి అబ్బయ్య, మాజీ వార్డు సభ్యులు జన్నపాల గోపాల్, ఉయ్యాల నరేష్ రూపానీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

**ఉపాధ్యాయుడు భుక్య భారత్ నాయక్**



**మహబూబాబాద్, విశాలభారతి:** పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటాలని ఉపాధ్యక్షుడు భుక్య భారత్ నాయక్ కోరారు. మహబూబాబాద్ జిల్లా మండలం ముత్యాలమ్మ గూడెం ఆశ్రమ పాఠశాలలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు భుక్య భారత్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ 10 చొప్పున మొక్కలను నాటాలని సూచించారు. పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేయకుండా చెట్లను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్

**ఎడ్ల మహేందర్ రెడ్డి**



**రామన్నపేట, విశాలభారతి:** మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి (బర్ల )ఈశ్వరమ్మ(75) వయోభారంతో మరణించారు, వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్,జిల్లా నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి తరపున వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఎడ్ల మహేందర్ రెడ్డి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్రె రమేష్,నకిరేకంటి ఎల్లయ్య,ఎడ్ల మల్లారెడ్డి, బాలనరసింహ, మాధవరెడ్డి, లింగస్వామి ,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# సాంఘిక శాస్త్రం పాత్ర ఎనలేనిది

**సూర్యాపేట, విశాలభారతి:** సమాజంలో సాంఘిక శాస్త్రం పాత్ర ఎనలేనిదని తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం జిల్లా అధ్యక్షుడు రామినేని వెంకటయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సౌజన్యంతో పదవ తరగతి చదివే సాంఘిక శాస్త్ర విద్యార్థి, విద్యార్థులకు ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహించారు. అనంతరం తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక శాస్త్రం అంటే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, వ్యక్తిని ఉన్నత స్థానంలో ఉంచే విధంగా సమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు. నేటి ఆధునిక కాలంలో పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న కాలంలో రోజురోజుకీ సాంఘిక శాస్త్రం ప్రాధాన్యత పెరిగి పౌరసమాజానికి సమాజం లో చైతన్యం పెరిగేలా ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె, కిరణ్, కోశాధికారి మేరిల్లా, కార్యదర్శి కృష్ణవేణి, శ్రీనివాస్, అమర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,కె, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# షబ్బీర్ అలీని కలిసిన జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి,ఎస్టీ, బీసీ,మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ ఆలీని శనివారం ఆయన కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ ఎనక్లేవ్ కాలనీ కి చెందిన బాలకాశి రెడ్డికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ. 1.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించినా ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివరావు,శ్రీనివాస్ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తాం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శనివారం డివిజన్ పరిధిలోని గోపి నగర్ లో జిహెచ్ఎంసి అధికారులు, స్థానికులతో కలిసి పర్యటించి నూతనంగా చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్డు పనులకు ఇరువైపులా ఉన్న ర్యాంపులను,అరువులను తొలగించి స్థానిక కాలనీవాసుల సౌలభ్యం కొరకు రోడ్డు వెడల్పుగా ఉండేలా ర్యాంపులను,అరువులను తొలగించాలని సూచించారు. కాంట్రాక్టర్లను నిర్మాణ పనులను జాప్యం చేయకుండా చూడాలని తెలిపారు. స్థానికులు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని, అప్పుడే పనులు నాణ్యతగా జరుగుతాయని అన్నారు. రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు నాసిరకంగా చేపడితే ఫిర్యాదు చేయాలని ఆయన స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, సీనియర్ నాయకులు కేఎన్ రాములు, దాకయ్య గౌడ్, లీలానంద్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్, నర్సింహా, దస్తగిర్, షైక్ రజాక్, నర్సింహా, సురేష్, గఫూర్, రియాజ్, ఉపేందర్, ముసలయ్య, రేణు, సాయి, సర్వేష్,మహిళా నాయకురాళ్లు దివ్య,నిరూప తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును కలిసిన ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రజా వ్యవహారాల విభాగంలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పద్మవిభూషణ్ పురస్కారంకు ఎంపికైన శుభసందర్భంగా వారి నివాసంలో సివిఆర్ ఛానెల్ చైర్మన్ చలసాని వేంకటేశ్వర్ రావు,ఖమ్మం కమ్మ మహాజన సంఘం అధ్యక్షుడు ఎర్నేని రామారావుల తో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



దిల్‌సుఖ్‌నగర్లోని సాకేతా జూనియర్ & డిగ్రీ కాలేజీ వార్షికోత్సవ వేడుకలలో దుబ్బాక మాజి శాసనసభ్యులు రఘునందన్ రావు పాల్గొన్నారు.ఆయనతో పాటు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి , వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్లు ఉన్నారు.



# భూగర్భ డ్రైనేజీ పనులను శంకుస్థాపన

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, విశాలభారతి:** కాప్రా శ్రీరామ్ నగర్ కాలనీ, సాయిప్రియ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ లైన్లలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి కాలనీ అండర్ డ్రైనేజ్ భూమి పూజ చేశారు. చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టి సాధించిన ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్‌లకు కాలనీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ నుంచి నిధులు మంజూరు చేసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లైన్లు, కమ్యూనిటీ హాల్, పార్కులు, శ్మశాన వాటిక, వీధి దీపాల ఆట స్థలం, నీటి వసతికి సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ రోహిత్ ,డివిజన్ నాయకులు , కార్యకర్తలు పాటు పాల్గొన్నారు.



# సర్పంచ్ కు ఘన సన్మానం

**నూతనకల్, విశాలభారతి:** ఎడవల్లి గ్రామంలో పదవి కాలం ముగుంచుకున్న సర్పంచ్ కొచ్చర్ల బాబు , ఉప సర్పంచ్ నెల్లుట్ల సైదులు ,వార్డు మెంబర్లను లను గ్రామ ప్రజలు శనివారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫర్క్ ఎంపీటీసీ వేల్పుల నరేష్ పంచాయతీ సిబ్బంది,ఆశ కార్యకర్తలు, బిఎల్ఓ లు, గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇమాంపేట విద్యార్థికి మొదటి స్థానం

**సూర్యాపేట, విశాలభారతి:** సోషల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన సోషల్ టాలెంట్ టెస్టులో ఇమాంపేట ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థి కే.వర్షిత్ మొదటి స్థానం సంపాదించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ తెలియజేశారు.ఈనెల ఒకటో తారీకున జరిగిన మండల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వర్షిత్ తిరిగి శనివారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో మొదటి స్థానం సంపాదించడం, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నిక కావడం పట్ల ఆనందంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి టీచర్ ఇమ్రానా బేగం, విద్యార్థి వర్షిత్ ను అభినందించారు.



# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సలహాదారులుగా షబ్బీర్ అలీ

**ఆర్మూర్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ సలహాదారులుగా శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీని ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జి వినయ్ రెడ్డి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీల వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి అనేక విషయాలలో సలహాలు సూచనలు ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి న్యాయం జరగడానికి కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆత్మీయ అభిమానాన్ని ఒకరినొకరు చాటుకున్నారు. ఆర్మూర్ లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని అభివృద్ధిలో ముందుంటుందని ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి అన్నారు.



# బిఆర్ఎస్ నేత అంత్యక్రియలో మాజీ ఎమ్మెల్యే

**పాడే మోసిన జీవన్ రెడ్డి**

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని లక్కంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత మాజీ సర్పంచ్ భర్త మూడ మహేందర్ గుండెపోటుతో శుక్రవారం మరణించాడు. శనివారం లక్కంపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ అధ్యక్షులు జీవన్ రెడ్డి పాల్గొని స్వయంగా పాడే మోశారు. మహేందర్ మృతి చెందడం బాధాకర విషయం అని ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.

# ఆటో వర్కర్ల సమస్య పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి**



**ఎల్బీనగర్,విశాలభారతి:** ఎల్.బి.నగర్ సెవెన్ సీటర్స్ ఆటో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సెవెన్ సీటర్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బి.ఎన్.రెడ్డి. నగర్ నుంచి సంతోష్ నగర్,ఎల్.బి.నగర్ నుంచి సంతోష్ నగర్ వరకు గతంలో ఆటోలో నడిపి ఉపాధి పొందేవారు.కానీ ప్రస్తుతం ట్రాఫిక్ పోలీస్ అధికారులు సంతోష్ నగర్ వరకు రాకుండా కేవలం ఆర్.టీ.సీ.కాలనీ వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందనీ పేర్కొన్నారు.దింతో ప్రయాణికులు ఎవరు మా ఆటో ఎక్కడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకవేళ వెళ్లినట్లు అయితే చాలన్లు రాయడం జరుగుతుందని అవేదన వ్యక్తం చేశారు. కావున తమ సమస్యను స్వీకరించి ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధించిన సంతోష్ నగర్ మరియు ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఏ.సీ.పీ.తో ఫోన్లో మాట్లాడడం జరిగింది.ఆటో డ్రైవర్ల ఇబ్బందులు వారికి వివరించడం జరిగింది.దానిలో బాగంగా రెండు రోజుల్లో సంబంధించిన పోలీస్ అధికారులచే సమావేశం ఏర్పాటు చేసి తగు న్యాయం చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు.దానికి ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెవెన్ సీటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంతు యాదవ్,ఉపాదక్షులు ఛాన్ పాషా ,అజీమ్,జనరల్ సెక్రటరీ మహేందర్,జాయింట్ సెక్రటరీ నర్సింహ,కోశాధికారి లింగం,సభ్యులు లింగమయ్య,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

**కార్పొరేటర్ లచ్చిరెడ్డి**

**ఎల్బీనగర్, విశాలభారతి:** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని హరి హర పురం కాలనీ త్రిశక్తి ఆలయం దగ్గర వేస్తున్న సిసి రోడ్ పనులను బి.యన్.రెడ్డి నగర్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, జిహెచ్ఎంసి AE నరేంద్ర తేజ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్ మరియు జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యానవనాల అభివృద్ధికి కృషి

**కార్పొరేటర్ సుజాత నాయక్.**

**ఎల్బీనగర్ విశాలభారతి:** హస్తినాపురం డివిజన్ భీమా నగర్ఉద్యానవనాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని భీమా నగర్ పార్కు ప్రహరీ గోడ నిర్మాణాలకు జిహెచ్ఎంసి నిధులు 13 లక్షల రూపాయలను మంజూరు చేయించి చేపడుతున్న పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బానోత్ సుజాత నాయక్ మాట్లాడుతూ డివిజన్లో ఏ కాలనీలో సమస్య ఉన్న తమ దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించడం ఉన్నట్లు తెలిపారు. ప్రధాన సమస్యలన్నిటిని ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా,నరసింహారెడ్డి, నరేష్, వెంకట్ గౌడ్,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మమత, మల్లేష్ గౌడ్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజా విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్

- **పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, బీజేపీ కనుమరుగు**
- **డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్, బిజెపి కనుమరుగు కానున్నాయని డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు బీచ్యా నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఅర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం అయిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీతో పాటు ఆ పార్టీ నాయకులు ఉనికి కోల్పోవడం ఖాయమని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు పోటీకి కుడా ఆసక్తి కనబర్చడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో 17కు 17 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు జాంగిర్ బాబా, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్ నాయక్, సీనియర్ నాయకులు యాదయ్య, శ్రీను, క్యామ రాజేష్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఒడిస్సా నకిలీ మద్యం ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు.

**ఎల్బీనగర్,విశాలభారతి:** రంగారెడ్డి జిల్లాలో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసును ఛేదించిన తెలంగాణ ఎక్సైజ్ పోలీసులు ఒడిషా రాష్ట్రంలోని కటక్ అభయారణ్యంలో ఏర్పాటు చేసిన అనుమతి లేని చట్ట విరుద్ధమైన మద్యం తయారీ పరిశ్రమ (డిస్టిలరీ)ని ధ్వంసం చేసి సుమారు 8 కోట్ల ఆర్థిక నష్టాన్ని కల్గించి, అక్కడ లభించిన సుమారు 358 కార్టన్స్ కేసుల నకిలీ మద్యం స్వాదీనం చేసుకున్నారు. అప్పటి మద్యం కేసులకు సంబంధించి విచారణ ముగిసిన అనంతరం ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈరోజు సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ టి. రవీందర్ రావు సమక్షంలో హయత్ నగర్ సీఐ టి.లక్ష్మణ్ గౌడ్ , ఇబ్రహీం పట్నం సీఐ టి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్ పేటలో అట్టి మద్యం కార్టన్స్ ను జేసీబీ తో మీడియా సమక్షంలో ధ్వంసం చేయడం జరిగింది. సుమారు 3 వేల లీటర్ల మద్యాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ప్రాథమిక రసాయన పరీక్షల అనంతరం ఇది సేవించడానికి హానికరమైనదిగా భావించి ధ్వంసం చేయడానికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 1050 కేజీల నల్లబెల్లం ధ్వంసం చేశారు.ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన 35 బస్తాల నల్లబెల్లం ఒక్కో బస్తాలో సుమారుగా 30 కేజీల నల్లబెల్లం ను గౌరెల్లి మూసి నదిలో పారబోసి ధ్వంసం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీటీఫ్ సీఐ టి.సత్యనారాయణ, SI లు బి.వెంకన్న, యాదయ్య , హనుమంతు, సరళ, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవం

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీలో గల శ్రీ షిరిడి సాయిబాబా 18వ వార్షికోత్సవం సందర్భంగా యువకులు, మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి పల్లకి సేవలో పాల్గొన్నారు. అనంతరం యజ్ఞ హోమాలు ,పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సాయినాథ్ గౌడ్, రాజశేఖర్, బిల్ల నవీన్, చిలక నరేష్, చాట్ల ప్రణీత్, బండి నవీన్, రోహిత్, మనోజ్, గణేష్, తప్ప హరీష్, దాసరి గంగాధర్, హనుమంత్ గౌడ్, పుప్పల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# షబ్బీర్ అలీని సన్మానించిన మాజీ ఎంపీ

**నారాయణఖేడ్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారునిగా శనివారం పదవి బాధ్యత స్వీకరించిన షబ్బీర్ అలీని జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ సురేష్‌కుమార్ షట్కార్ సచివాలయంలో మర్యాదపూర్వకంగ కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

# దర్గా దయాకర్ రెడ్డికి మతిభ్రమించింది.

**కవిడ కుమార్.**

**మేడిపల్లి,విశాలభారతి:**



పీర్జాదిగూడ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కవిడ కుమార్ అన్నారు.ఘట్కేసర్ సభలో కాంగ్రెస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్పందించిన కుమార్...దర్గా మతిభ్రమించి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు.తన ఇల్లు,నాలుగు ఎకరాల భూమి అమ్మి ఉద్యమంలో ఖర్చుపెట్టినట్టుగా చెప్పుకోవటం కన్నతల్లికి అన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు చేయించినట్టుగా ఉందిని ఎద్దేవ చేశారు. మొన్నటికి మొన్న కార్పొరేటర్ గా పోటీ చేయడానికి డబ్బులు ఖర్చు అవుతాయని భయపడి సొంత పార్టీలో ఉన్న ఇంకో నాయకుడు దగ్గర డబ్బులకు అమ్ముడుపోయిన చరిత్ర నీదికాదా అన్నారు. నీకు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత లేదు,పిర్జాదిగూడలో నాలుగు సభలు తన సొంత డబ్బుతో పెట్టిన అని చెప్పుకోవడం సిగ్గుచేటు.సుధీర్ రెడ్డి బోడుప్పల్ కీసర ఘట్కేసర్ షామీర్పేట్ మేడ్చల్ వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు ఖర్చుపెట్టి సభ నిర్వహించారని ఆ తర్వాత కేటీఆర్ సభకు పిర్జాదిగూడలో ఉన్న నాయకుల దగ్గర చందాలు వసూలు చేసి లక్షలకు లక్షలు పోగుచేసి సభ నిర్వహించి నేనే చేసిన అన్నట్టుగా కలరింగ్ ఇచ్చినా నువ్వా కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి మాట్లాడేది అని అన్నారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉండి సొంత పార్టీలో చిచ్చు పెట్టుకున్న నువ్వు మా నాయకుల గురించి మాట్లాడతావా అని హెచ్చరించారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన షబ్బీర్ అలీని పిసిసి సభ్యులు కే. శ్రీనివాస్ సచివాలయంలో సన్మానించారు.



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ షబ్బీర్ ఆలీ ని శనివారం వారి కార్యాలయంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.





# ప్రతి పల్లెను ప్రగతికి తార్కానంగా తీర్చిదిద్దాం

- రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- తాజా మాజీ సర్పంచులకు ఘన సత్కారం

**పటాన్ చెరు,విశాలభారతి;** ప్రజాస్వామ్యంలో పదవులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తే ప్రజల ఆశీర్వాదం పొందవచ్చని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులను శాలువా, మేమెంటోతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదంతో ఐదు సంవత్సరాల పాటు గ్రామాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో ఐదు, ఆరు నెలల పాటు స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించే ఆలోచన లేదని, అప్పటివరకు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి బాధ్యతతో పనిచేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రతి పల్లెను ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా జనాభా సంఖ్య కు అనుగుణంగా ప్రతినెల నిధులు విడుదల చేస్తూ మౌలిక కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా జాతీయస్థాయి అవార్డులు సైతం తెలంగాణ పల్లెలు అందుకున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# డి రిజర్వేషన్ పాలసీ రాజ్యాంగ విరుద్ధం.

**ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి**



**సికింద్రాబాద్, విశాలభారతి:** యూజీసీ ప్రతిపాదిస్తున్న డి రిజర్వేషన్ పాలసీ రాజ్యాంగ విరుద్ధం అని, దీనిపై పునరాలోచించాలని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి అన్నారు. శనివారం ఓయూ లో ప్రొ. కొండా నాగేశ్వర్ అధ్యక్షతన పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్ లో అఖిల భారత యూనివర్సిటీ & కళాశాల అధ్యాపక సంఘాల సమాఖ్య మరియు తెలంగాణ విద్యా వంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో మేధో మథన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి మరియు వక్తలు మాట్లాడుతూ. సామాజిక వివక్ష అణిచివేత లని ఎదుర్కొని సరైన ప్రాతినిధ్యం లేని వారి కోసం ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల పై వివాదాస్పద నిర్ణయాలు ఉన్నత విద్యా ఏజెన్సీలు చేయడం సరికాదని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికార చర్యలతో తొలగించాలని భావించడం సరికాదని అన్నారు. విద్యా సంస్థల్లో నియమాలను వివాదం చేస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రతిపాదించిన డి రిజర్వేషన్ పాలసీ ను వాపస్ తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. దేశంలోని అన్ని యూనివర్సిటీలలో ఈ అంశంపై లోతైన అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో AOFACTO నేతలు డా.రత్న ప్రభాకర్, డా.మునుస్వామి, డా.ఆమంచి నాగేశ్వరరావు, ఓయూ ప్రొఫెసర్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.గణేశ్, ప్రొఫెసర్లు చింతకింది ఖాసిం, ఆమంచి నాగేశ్వర్, మల్లేశం, డా. సమున్నత,డా.తిరుపతి, ప్రొ.రత్నాకర్,డా.శంకర్ డా.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# టెర్రరిస్టులు, కాంగ్రెస్ నేతలకు తేడా ఏముంది?

- దేశాన్ని విభజించాలంటూ కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలు దుర్మార్గం
- కాంగ్రెస్ నేతలపై దేశ ద్రోహం కేసు పెట్టాలి
- అయోధ్యలో రామాలయం నిర్మించింది మేమే...
- అక్కడ బాబ్రీ మసీదు కడతామని చెప్పే దమ్ము మీకుందా?
- కరీంనగర్లో ఎంపీ బండి సంజయ్ కుమార్



**విశాల భారతి, హైదరాబాద్:** భారతదేశాన్ని విభజించాలంటూ కాంగ్రెస్ ఎంపీ డీకే సురేష్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు, టెర్రరిస్టులకు తేడా ఏముందని ప్రశ్నించారు. శనివారం కరీంగనగర్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాశ్మీర్ను ప్రత్యేక దేశం కావాలని టెర్రరిస్టులు, పంజాబ్ను ఖలిస్తాన్ దేశంగా ప్రకటించాలని ఉగ్రవాదులు చెబుతున్నారని, ఇవాళ కాంగ్రెస్ ఎంపీ సురేష్ భారత్ను దక్షిణ దేశంగా, ఉత్తర దేశంగా విభజించాలని అంటున్నారని, మరి వాళ్లకు, వీళ్లకు తేడా ఏమిటి? అని ప్రశ్నించారు. గతంలో రాహుల్ కూడా భారతీయుడిగా చెప్పుకునేందుకు సిగ్గు పడుతున్నానని దేశాన్ని కించపర్చారని, ఆయన బావ రాబర్ట్ వాద్రా సైతం భారత్ దుర్బల దేశమని కించపర్చారని మండిపడ్డారు. భారత్కు వ్యతిరేకంగా మాట్లాడే నేతలపై దేశద్రోహ కేసు పెట్టాలని కోరారు. భారత్ను ముక్కలు చేయాలని కోరడం ముమ్మాటికీ దేశ ద్రోహమేనని, ప్రజలంతా వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఐఎన్డీఐఏ కూటమి చీలికలు పేలికలైందని, బీహార్ సీఎం నితీశ్కుమార్ ఆ కూటమి నుంచి బయటకు రావడం తోపాటు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్పై చేసిన విమర్శలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మోదీకి పోటీగా నిలబడటం పక్కనపెడితే, 40 ఎంపీ సీట్లు కూడా సాధించడం కాంగ్రెస్కు సాధ్యం కాదని మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.

**అద్వానీకి భారతరత్నపై హర్షం**

అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రకటించడం పట్ల బండి సంజయ్ హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలకు పద్మసహా ఉన్నత అవార్డులను ప్రదానం చేస్తున్నారనే ప్రచారాన్ని ఖండించారు. రాజకీయాలు, పార్టీలకతీతంగా వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పద్మ అవార్డులు ఇచ్చిన ఘనత బీజేపీదేనని చెప్పారు. గతంలో పైరవీలు చేసుకునే వారికే అవార్డులు వచ్చేవని, మోదీ హయాంలో పైరవీలు, అవినీతికి తావులేకుండా నిష్పాతులైన వారికే అవార్డులు వరిస్తున్నాయని, ఎంతోమంది పేదలకు అవార్డులు దక్కడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. బీజేపీ మత రాజకీయాలు చేస్తోందంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై స్పందిస్తూ 'అయోధ్యలో రామాలయాన్ని నిర్మించింది తామేనని, ఏం చేసుకుంటారో చేస్కోండి.. అయోధ్యలో రామమందిరం స్థానంలో బాబ్రీమసీదును నిర్మిస్తామని చెప్పే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా'? బండి ప్రశ్నించారు

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వంశీచంద్‌రెడ్డి భేటీ

- పాలమూరు న్యాయ్‌యాత్ర తీరుపై చర్చ
- సక్సెస్‌ఫుల్‌గా సాగుతుండడంతో అభినందన



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డి తో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి శనివారం సెక్రటేరియట్‌లో భేటీ అయ్యారు. మక్తల్ నియోజకవర్గంలో మూడు రోజుల పాలమూరు న్యాయ యాత్ర ముగించుకొని ఒక రోజు విరామ సందర్భంగా ఇద్దరు నేతలు సమావేశమయ్యారు. పాలమూరు న్యాయ్‌యాత్ర కొనసాగుతున్న తీరుపై వంశీని సీఎం అభినందించి, యాత్ర సాగుతున్న విధానం, ప్రజల స్పందన ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత పదేండ్లలో నిర్లక్షానికి గురైన మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడపాలని సీఎంను వంశీచంద్‌ను కోరారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు సాగునీరందించే నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వేగంగా మంజూరుచేసి పనులు ప్రారంభించాలని విన్నవించారు.



# 'రెసోనెన్స్' లో ఘనంగా 'రెసో దర్పణ్' వేడుకలు

- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎండమూరి వీరేంద్రనాథ్



**పటాన్ చెరు,విశాలభారతి:** రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షిక వేడుకలను పటాన్‌చెరులోని రెసోనెన్స్ గురుకుల క్యాంపస్‌లో 'రెసో దర్పణ్' థీమ్‌తో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఐఐటీ జేఈఈ, నీట్, జేఈఈ (మెయిన్స్ + అడ్వాన్స్‌డ్), ఇంజినీరింగ్/మెడికల్/కామర్స్/లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అగ్రగామిగా ఉంది. ఈ వేడుకలకు డీఈవో ఎస్ వెంకటేశ్వర్లు, పటాన్‌చెరు ఎంఈవో పీపీ రాథోడ్, భానూర్ పీఎస్ ఎస్ హెచ్ వో రవీందర్ రెడ్డి, ప్రత్యేక అతిథులుగా అభిజ్ఞ & మిస్ పర్ఫెక్ట్ మూవీ టీమ్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అకడమిక్, హోలిస్టిక్ ఎడ్యుకేషన్‌లో ఒక వెలుగు వెలిగిందన్నారు. సంస్కృతి, క్రీడలు, వివిధ పాఠ్యేతర కార్యకలాపాలకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మా నిబద్ధత పాఠ్య పుస్తకాలను మించి ఉందని చెప్పారు. గైడెన్స్ అనేది తరగతి గదికి మించి అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. రెసోనెన్స్ లో అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి విద్యార్థి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రెసోనెన్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రేరణ, సంరక్షణ అనేవి కేవలం పదాలు మాత్రమే కాదని, అవి మా విధానంలో అంతర్భాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాసకుల కుటుంబాలతో సహా 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కు ప్రతిష్టాత్మక అవార్డ్



**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. శ్రీరాం వెంకటేశ్ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకున్నారు. కన్యాకుమారిలోని మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో జరిగిన ఐఎస్ఎస్ఇ నేషనల్ కాన్ఫరెన్స్ ఐఎన్ఎసి06 కార్యక్రమంలో ప్రొ. శ్రీరామ్ వెంకటేష్ ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఐఎస్ఎస్ఈ) ఫెలోషిప్ మెంబర్ షిప్ అవార్డు2023ను అందుకున్నారు. ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలో సంకలిత తయారీ, త్రీడీ ప్రింటింగ్ కేంద్రం ఏర్పాటు, పరిశోధనల్లో ఆయన చేసిన సేవలకుగాను ఈ అవార్డు దక్కినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఐఎస్టీ ఛాన్సలర్ డాక్టర్ బిఎన్ సురేష్, ISSE అధ్యక్షుడు డా.వి. నారాయణన్, నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయన కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నక్క ప్రభాకర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలకు హాజరై వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి , సురేందర్ రెడ్డి,కవిడె కుమార్,మహేష్,శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రత కల్పించాలి

**రాష్ట్ర అధ్యక్షుడు డా.పరశురాం**

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీ ల్లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను ( ఒప్పంద అధ్యాపకులను ), ను రెగ్యులరైజ్ చేయాలని శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్టు వారి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రెగ్యులరైజ్ చేసే వరకు 7 పీఆర్సీ అమలు చేస్తు రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా అన్ని బెనిఫిట్స్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు.గత ప్రభుత్వం జూనియర్ డిగ్రీ కాలేజ్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు లెచ్చరర్స్ పీఆర్సీ అమలు చేసి రెగ్యులరైజ్ చేసి వారి కంటే నేడు మాకు తక్కువ వేతనాలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎ. పరశురాం కోరారు. ఈ కార్యక్రమంలో డా.ప్రేమయ్య, డా.యం. జితేందర్ రెడ్డి, డా.సర్ధార్ జస్పల్ సింగ్, డా.పరమేష్, డా.తిరుపతి పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాన్ని క్రీడలకోసమే ఉపయోగించాలి.

**ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్**



**మేడిపల్లి,విశాలభారతి:**
మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని క్రీడల కోసమే ఉపయోగించాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్ అన్నారు. మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత మేడ్చల్ నియోజకవర్గ శాసన సభ్యులు మల్లారెడ్డి ఈ యొక్క స్థలాన్ని క్రీడాకారుల కోసం కేటాయించడం జరిగిందని మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది జెసిబిలకు అడ్డాగా మారిపోయింది, కమీషనర్ వెంటనే స్థలాన్ని మరమత్తులు చేపించి, క్రీడాకారులకు మరియు మున్సిపల్ కార్పొరేషన్ విద్యార్థి, యువతకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.



# ప్రభుత్వ సలహాదారుగా.. పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌అలీ

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ప్రముఖులు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ భాధ్యతలను స్వీకరించారు. సెక్రటేరియట్‌లోన తన ఆఫీస్ లో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్ అలీ ని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కృష్ణ మోహన్ రావు, న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు కలిసి అభినందించారు.



**షబ్బీర్‌అలీని కలిసిన ముజీబ్**
**ప్రభుత్వ సలహాదారుకు శుభాకాంక్షలు**

**విశాల భారతి, సిటీబ్యూరో:** టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనా రిటీస్ ప్రభుత్వ సలహాదారుడిగా నియామకమైన పెద్దలు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గానికి న్యాయం చేసే ఏకైక వ్యక్తి మహమ్మద్ అలీ షబ్బీర్ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిజాముద్దీన్, మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, మొహమ్మద్ జమాల్, రామకృష్ణారెడ్డి రోహిత్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com




పద్మ విభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా ఉపాసన కొణిదెల ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.....

# మార్చి 1న 'ఆపరేషన్ వాలెంటైన్'



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మేడిన్ బాలీవుడ్ ప్రాజెక్ట్ 'ఆపరేషన్ వాలెంటైన్' అద్భుతమైన పోస్టర్‌లు, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రామిస్ చేసిన గ్రిప్పింగ్ టీజర్, రిపబ్లిక్ డేకి ముందు దేశభక్తి జ్వాలని రగిలించిన ఫస్ట్ సింగిల్ వందేమాతరంతో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ తెలుగు-హిందీ ద్విభాషా చిత్ర కొత్త విడుదల తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్. ఆపరేషన్ వాలెంటైన్ మార్చి 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మిక్కీ జె మేయర్ స్కోర్ చేసిన మొదటి సింగిల్ వాఘా బోర్డర్‌లో లాంచ్ చేశారు. మరో నెలలో సినిమా థియేటర్లలోకి రానుంది కాబట్టి, ప్రమోషన్స్ ను మరింత దూకుడుగా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్ . ఈ చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనుంది. 'ఆపరేషన్ వాలెంటైన్' చిత్రం దేశంలోని వైమానిక దళ వీరుల అలుపెరగని పోరాటాని, దేశాన్ని రక్షించడంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్ల అద్భుతంగా చూపించబోతుంది.

# దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' ఫస్ట్ లుక్



ప్రఖ్యాత నటుడు, మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్‌ను ప్రారంభించిన దుల్కర్ సల్మాన్.. అనతి కాలంలోనే తన ప్రత్యేకతను చాటుకొని, వివిధ భాషల ప్రేక్షకుల మనసు గెలుచుకొని పాన్‌ఇండియా నటుడిగా ఎదిగారు. గత 12 సంవత్సరాలుగా తన నటనతో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న దుల్కర్.. ఇప్పటికే చిరస్థాయిగా నిలిచిపోయే పలు చిత్రాలను అందించారు. దుల్కర్ సల్మాన్ తన తదుపరి చిత్రం 'లక్కీ భాస్కర్' కోసం.. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అద్భుతమైన చిత్రాలను అందించే ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. వినోదభరితమైన మరియు హృదయాన్ని కదిలించే కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రచయిత, దర్శకుడు వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నటుడిగా దుల్కర్ సల్మాన్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, 'లక్కీ భాస్కర్' నుండి తాజాగా మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు. మగధ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పని చేస్తున్న లుక్‌లో దుల్కర్ కనిపిస్తున్నారు. 80ల కాలం నాటి బొంబాయి(ముంబై) నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. మేకర్స్ ఏ విషయంలోనూ రాజీ పడకుండా, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సార్(వాతి) వంటి ఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో తెరకెక్కుతోన్న సినిమా కావడంతో.. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందించాలని నిర్మాతలు భావిస్తున్నారు. 'లక్కీ భాస్కర్' ఎటువంటి సందేహం లేకుండా ప్రేక్షకులను మెప్పించే గొప్ప చిత్రం అవుతుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

# రాజధాని ఫైల్స్ ట్రైలర్ ఫిబ్రవరి 5న



శ్రీమతి హిమ బిందు సమర్పణలో తెలుగువన్ ప్రొడక్షన్స్ పతాకంపై భాను దర్శకత్వంలో కంఠంనేని రవిశంకర్ నిర్మించిన చిత్రం 'రాజధాని ఫైల్స్'. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రంతో అఖిలన్, వీణ నటులుగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం ట్రైలర్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు మేకర్స్. ఫిబ్రవరి 5న ట్రైలర్ ని లాంచ్ చేస్తున్నారు. ''బిడ్డను పొదిగే గర్భంలో గొడ్డలి దించిన కర్కశత్వం' అనే వాక్యంతో డిజైన్ చేసిన ట్రైలర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ పవర్ ఫుల్ గా వుంది. పోస్టర్ లో వేలాది మంది రైతులు అందోళన చేస్తూ కనిపించడం మనసుల్ని కదిలిస్తుంది. ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికి పని చేస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.
రమేష్ డీవోపీ పని చేస్తుండగా, కోటగిరి వెంకటేశ్వర్ రావు ఎడిటర్. గాంధీ ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తుండగా అనిల్ అచ్చుగట్ల డైలాగ్స్ అందిస్తున్నారు.



# నల్లని డ్రెస్సులో మృణాల్

చూడగానే అందమైన చిరునవ్వుతో ఎంతగానో ఆకర్షించే బ్యూటీ మృణాల్ ఠాగూర్. మోడల్ గా మొదట గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్న ఈ బ్యూటిఫుల్ హీరోయిన్ ఆ తర్వాత బిగ్ స్క్రీన్ పై మెల్లమెల్లగా తన క్రేజ్ పెంచుకుంటూ వచ్చింది. వచ్చిన ఆఫర్స్ అన్నిటిని ఓకే చేయకుండా తనకు సెట్ అయ్యే పాత్రలను మాత్రమే సెలెక్ట్ చేసుకుంది. ఆ విషయంలో మృణాల్ సక్సెస్ అయింది కాబట్టి ఈరోజు ఆమెకు వరుసగా ఆఫర్స్ వస్తున్నాయి. ముఖ్యంగా గత రెండేళ్ల కాలంలో ఈ బ్యూటీ చేసిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద మినిమం సక్సెస్ అయ్యాయి. ఒకవైపు బాలీవుడ్ లోనూ మరొకవైపు టాలీవుడ్ లోనూ అమ్మడు బడా ప్రొడక్షన్ హౌస్ ల నుంచి అవకాశాలు అందుకుంటుంది. ముఖ్యంగా తెలుగులో చేసిన సీతారామం సినిమా ఏ స్థాయిలో సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ గ్లామర్ తోను తన క్రేజ్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తుంది. ఇదివరకే చాలాసార్లు ఈ బ్యూటీ బికినీలో కూడా కనిపించింది. అయితే అలాగే ట్రెడిషనల్ లుక్స్ తో కూడా బాగానే ఆకట్టుకుంటుంది. ఇక రీసెంట్ గా బ్లాక్ డ్రెస్ లో అమ్మడు తన అందాల మెరుపులతో కుర్రాళ్ల మతిపోగొట్టేసింది. ఈ లుక్ అయితే చాలా బాగుంది అంటూ మృణాల్ ఎలా కనిపించినా ఆ డ్రస్ కే అందం వస్తుంది అని పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక మృణాల్ ఠాగూర్ 31 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ కూడా ఆమె అందం వయసు పాతికేళ్ల కంటే తక్కువగానే ఉంటుంది అని మరొకరు కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ బ్యూటీ గత ఏడాది ఐదు సినిమాలలో కనిపించింది. ఇక అందులో నటించిన హాయ్ నాన్న సినిమా బాక్సాఫీస్ వద్ద పరవాలేదు అనేలా కలెక్షన్స్ అందుకుంది. తెలుగులోనే కాకుండా హిందీలో కూడా వరుసగా సినిమాలు చేస్తున్న అమ్మడు ప్రస్తుతం కోటి కంటే ఎక్కువ స్థాయిలోనే పారితోషకం అందుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇక తెలుగులో విజయ్ దేవరకొండ తో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దిల్ రాజు ప్రొడక్షన్లో రూపొందించిన ఈ సినిమాకు పరుశురామ్ దర్శకుడు. ఈ సినిమాపై కూడా అంచనాలు గట్టిగానే ఉన్నాయి. ఇక ఏప్రిల్ 5వ తేదీన ఈ సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.



# మంచులక్ష్మి ఆదిపర్వం.. మరో గ్రాఫిక్స్ కథ

మంచు లక్ష్మి నటిగా టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అనగనగా ఒక ధీరుడు సినిమాతో మంచు లక్ష్మి విలనీగా తెరంగేట్రం చేసింది. తరువాత సెలక్టివ్ గా సినిమాలు చేస్తూ వెళ్తోంది. ఫీమేల్ సెంట్రిక్ కథలకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రస్తుతం ఆదిపర్వం అనే సినిమాలో మంచులక్ష్మి నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమా తెరకెక్కుతోంది. విజువల్ ఎఫెక్ట్స్ బేస్ చేసుకొని ఈ మూవీ కథ ఉంటుందంట. అన్వికా ఆర్ట్స్ మరియు ఎ. వన్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిద్ధం అవుతోన్న ఈ సినిమాకి సంజీవ్ మేగోటి దర్శకత్వం వహిస్తున్నారు. ఏకంగా ఐదు ఇండియన్ భాషలలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. 1974 నుంచి 1992 నేపథ్యంలో పీరియాడికల్ జోనర్ లో ఈ కథ నడుస్తుందంట. నాగులపురం నాగమ్మ పాత్రలో ఆమె కనిపించనుంది. అనగనగా ఒక ధీరుడు సినిమా తర్వాత ఆ స్థాయిలో గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ తో ఆదిపర్వం మూవీ ఉంటుందంట. ఇక ఈ సినిమాలో మంచు లక్ష్మి ఎంత పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ ని చేసిందని ఎగ్జిక్యూటివ్ నిర్మాత గంటా శ్రీనివాసరావు తెలిపారు. గ్రాఫిక్స్ వర్క్ ప్రస్తుతం జరుగుతున్నాయని, త్వరలోనే మంచి డేట్ ని చూసుకొని మూవీని థియేటర్ లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. సినిమాలో క్షేత్ర పాలకుడు పాత్రలో శివ కంఠంనేని కనిపించనున్నారని తెలిపారు. ఇటీవల వచ్చిన హనుమాన్ తరహాలోనే ఆదిపర్వం మూవీ కూడా హై స్టాండర్డ్స్ లో ఉంటుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ సినిమాకి మాధవ్ సైబా - సంజీవ్ మేగోటి, బి. సుల్తాన్ వలి, ఓపెన్ బనానా, లుబెక్ లీ మార్విన్ సంగీతం అందిస్తున్నారు. మూవీలో ఆదిత్యం ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత్ ఘోష్, సత్యప్రకాష్, సమ్మెట గాంధీ లాంటి నటీనటులు కీలక పాత్రలలో కనిపించబోతున్నారు. మంచు లక్ష్మి చివరిగా తెలుగులో పిట్టకథలు మూవీలో నటించింది. అలాగే మలయాళంలో మోహన్ లాల్ మోనిస్టర్ సినిమాలో విలన్ గా నటించింది. మూవీలో మోహన్ లాల్ తో ఒక ఫైట్ సీక్వెన్స్ కూడా మంచు లక్ష్మికి ఉంది. మళ్ళీ అలాంటి పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్ ఆదిపర్వం సినిమాలో ఉంటాయంట.

# 'ఈగల్' క్లాసిక్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్

**: నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్**



మాస్ మహారాజా రవితేజ మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 9న ఈగల్ ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ 'ఈగల్' విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.
'ధమాకా' మాస్ ఎంటర్ టైనర్ ఐతే.. 'ఈగల్' చాలా క్లాసిక్ స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్. ఇందులో ఎంటర్ టైన్మెంట్ భేస్ మాస్ వుంది. ఈగల్ కంటెంట్ అద్భుతంగా వుంటుంది. ఆడియన్స్ ని అలరించే చాలా మంచి ఎలిమెంట్స్ వున్నాయి. ఖచ్చితంగా ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. రవితేజ గారు సరికొత్తగా కనిపించబోతున్నారు. కథ, మెసేజ్, యాక్షన్, సాంగ్స్ అన్నీ ఎక్స్ ట్రార్డినరీ వుంటాయి. రవితేజ గారితో మాకు ఎక్స్ ట్రార్డినరీ రిలేషన్ షిప్ వుంది. ఆ రిలేషన్ షిప్ తోనే ఆయనతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాం. కార్తీక్ ఘట్టమనేని గారితో ఎప్పటినుంచో మా అనుబంధం వుంది. ధమాకా జరుగుతున్న సమయంలోనే ఈ ప్రాజెక్ట్ ప్లాన్ చేశాం. 'ఈగల్' ని అద్భుతంగా తీశారు. మా నిర్మాణంలో మరో సినిమా చేస్తున్నాం. త్వరలోనే అనౌన్స్ చేస్తాం. ఈగల్ ని జనవరి13 చేయాలనుకున్నారు.. ఇప్పుడు ఫిబ్రవరి లో 9న వస్తున్నారు..ట్రేడ్ లో క్రేజ్ పెరిగిందని భావిస్తున్నారా? పరిశ్రమ మేలుని దృష్టిలో పెట్టుకొని ఆ నిర్ణయం తీసుకున్నాం. ట్రేడ్ విషయానికి వస్తే అప్పుడు మేము సెకండ్ బెస్ట్.. ఇప్పుడు నెంబర్ వన్. మిగతా చిత్రాలు వేటి రీచ్ వాటికి వున్నాయి. మినిమం 15 సినిమాలు విడుదలౌతాయి. ఇవి పోస్ట్ ప్రొడక్షన్ లో వున్నాయి. ప్రొడక్షన్ లో దాదాపు 6 చిత్రాలు వున్నాయి. ఇవి కాకుండా ఈటీవీవిన్ కోసం కొన్ని చిత్రాలు నిర్మాణం అవుతున్నాయి. అలాగే దాదాపు నాలుగు సినిమాలు అమెరికాలో చేస్తున్నాం. ప్రతి నెల మా నుంచి ఒక చిత్రం విడుదల కానుంది. ఈ ఏడాది 50 చిత్రాల మైలు రాయిని అందుకుంటామని భావిస్తున్నాం. తర్వలోనే తెలియజేస్తాం. మేము ఓటీటీ ఫ్లాట్ ఫామ్ చేయడం వుండదు. కానీ మేము ఓటీటీ లో బిగ్గర్ రోల్ ప్లే చేస్తాం.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.